సమావేశము - VI
వాల్యూము - V
నెం. 6

వెల : రూ. 12-00
30 డిసెంబరు, 2016
శుక్రవారము,
(శక సం. 1938,
పుష్యం - 9)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

| | | | |
|---|---|---|---|
| | | | పేజి. నెం. |
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 20 |
| 3. | లఘుచర్చ: "రాష్ట్రంలో మత్స్య పరిశ్రమాభివృద్ధి" గురించి | ... | 20 |

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( ఆరవ సమావేశము - పన్నెండవ రోజు)

## శుక్రవారం, డిసెంబరు 30, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Please resume your seats. Now question No.153 & - సి, Minister for Education.

### కాంట్రాక్ట్ లెక్చరర్ల జీతాలు

*ప్రశ్న నెం 108 ( 153-సి)

సర్వశ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక ), తాటి వెంకటేశ్వర్లు, (అశ్వారావుపేట):- ఉప ముఖ్య మంత్రి (విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్నట్టి ఒప్పంద అధ్యాపకుల జీతాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనను అమలు చేయడమువుతుంది?

**ఉప ముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీ హరి):**

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్నట్టి కాంట్రాక్టు ఫ్యాకల్టీ పారితోషకాన్ని పెంచడానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదనను పరిశీలించి, 24-12-2016 తేదీగల ఉన్నత విద్య ఐఇ/ఎ1 శాఖ, నెం.409 ద్వారా ఉత్తర్వులను జారీ చేసింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణ ఉద్యమం జరిపిన సందర్భంలో కాంట్రాక్టు లెక్చరర్ల పాత్ర కూడా మరచిపోలేనటువంటిది. తెలంగాణ రాష్ట్రంలో నేడు 402 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3,687 మంది కాంట్రాక్టు బేసిస్‌లో పని చేస్తున్నారు. గత ప్రభుత్వాలు వీరికోసం సరైన విధానాలు, నిర్ణయాలు తీసుకోనందున, ఇబ్బడి ముబ్బడిగా లెక్చరర్లను నియమించడం వల్ల, అతి తక్కువ జీతంతో వీరు అనేక సమస్యలను ఎదుర్కొంటూ విద్యాబోధనను అందిస్తున్నారని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తరువాత లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం, వారిని అన్ని విధాల ఆదుకోవడం కోసం రాష్ట్రముఖ్యమంత్రి గారు అనేక చర్యలు తీసుకుని వారి కోసం కృషిచేస్తున్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఇందులో భాగంగానే రాష్ట్రంలో పని చేస్తున్న 3,687 మంది కాంట్రాక్టు లెక్చరర్ల వేతనాలు గతంలో 18 వేల రూపాయలు ఉన్న వాటిని, నేడు 27 వేల రూపాయలకు పెంచినందున, కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తున్న వారి కుటుంబంలో సంతోషాన్ని వెల్లుబుచ్చుతున్నారని తెలియజేస్తున్నాను. గతంలో ఎన్నడూ వేతనాలను పెంచని విధంగా, సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుని 50 శాతం వరకు పెంచినందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్లు పని చేస్తున్నారు, వీరికి కూడా వేతనాలు పెంచే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తుందా? ఎప్పటిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తారని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. సన్నబియ్యం పథకాన్ని జూనియర్, డిగ్రీ కాలేజీల్లో అమలు చేయడానికి ఏమైనా ఆలోచనలు చేస్తుందా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తూ, విద్యాబోధనను అందిస్తున్న 3,687 మందికి, వేతనాన్ని 50 శాతం వరకు పెంచుతున్నందుకు ప్రభుత్వానికి, ముఖ్య మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గతంలో కొన్ని శాఖల్లో

పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేస్తారని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కనుక అన్ని శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగస్థులను రెగ్యులరైజ్ చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):– అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో జీ.ఓ.నెం.142 ద్వారా డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు లెక్చరర్లను నియమించడం జరిగింది. ఈ ప్రభుత్వం జీ.ఓ.నెం.409 ద్వారా వీరికి వేతనాలను పెంచడం జరిగింది, కాని వీరి వేతనాలకు సంబంధించి పాత బకాయిలు ఇవ్వలేదని ఈ విషయమై మంత్రిగారు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా జూనియర్ లెక్చరర్లకు మూల వేతనం రూ. 37 వేలు, మరియు డి.ఏ. ఇవ్వమని, డిగ్రీ లెక్చరర్లకు మూల వేతనం రూ.42 వేలు, మరియు డి.ఏ. కావాలని అడుగుతున్నారని తెలియజేస్తున్నాను. కొద్దిమంది 15 సంవత్సరాల కాలం నుంచి ఈ కాలేజీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. 2015–16 సం.ల్లో వివిధ కారణాల వల్ల కాంట్రాక్టు లెక్చరర్లు 8 మంది చనిపోయారని తెలియజేస్తున్నాను. అదే విధంగా 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల వారు చనిపోతే, ఉద్యోగ భద్రత లేక వారికి రావలసిన బెనిఫిట్స్ రాని పరిస్థితులు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

**10.10 ఉ.** మన రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కాలేజీలలోని అధ్యాపకుల పోస్టుల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టు లెక్చరర్ల విషయం గురించి పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. నేను అడిగే ప్రశ్న మంత్రి గారికి సంబంధించినది కాకపోయినా మీకు చెబుతున్నాను. సత్తుపల్లి జూనియర్ కళాశాలల్లో అమ్మాయిలంతా బెంచీలు లేక క్రింద కూర్చుంటున్నారు. ఆ కాలేజీకి సంబంధించి ప్రహరీ గోడ లేక చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని కూడా పరిశీలించవలసినదిగా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్):– అధ్యక్షా, కాంట్రాక్టు అధ్యాపకుల జీతాలు పెంచడాన్ని నేను స్వాగతిస్తున్నాను. బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్టు లెక్చరర్లు చాలా ప్రధానమైన పాత్ర పోషించారు. పదవ పి.ఆర్.సి. ప్రకారం వేతనాలు పెంచలేదు. పదవ పి.ఆర్.సి. సందర్భంలో వారికి బేసిక్ పే, డి.ఎ. ను చెల్లించవలసిన అవసరం ఉన్నది. ఆ విషయంలోకూడా ప్రభుత్వం ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను. మహిళా కాంట్రాక్టు లెక్చరర్లకు వేతనాలతో కూడినటువంటి ప్రసూతి సెలవులను ఇవ్వవలసినటువంటి అవసరం ఉన్నది. ఎందుకంటే మహిళా కాంట్రాక్టు లెక్చరర్లు మిగతా మహిళా ఉద్యోగులు పని చేస్తున్నటువంటి సంస్థలల్లో ఏ విధమైన విధివిధానాలు ఉన్నాయో వీరికి కూడా ఆ సౌకర్యాలు కల్పించవలసినదిగా కోరుతున్నాను.అదే విధంగా కాంట్రాక్టు లెక్చరర్లను ఎప్పటిలోగా క్రమబద్ధీకరణ చేస్తారు, దాని విధివిధానాలను కూడా స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. డిగ్రీ కాలేజీ కాంట్రాక్టు లెక్చలర్లు, పాలిటెక్నిక్ కాంట్రాక్టు లెక్చలర్లకు త్వరలోనే కనీసం 50 శాతం వేతనాలు పెంచవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించవలసినదిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట):– కాంట్రాక్టు లెక్చరర్లకు పదవ పి.ఆర్.సి ప్రకారం బేసిక్ పే, డి.ఎ.ను పెంచారా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయవలసినదిగా కోరుతున్నాను. కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యూలరైజేషన్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత ప్రభుత్వం 2000 సంవత్సరంలో వాళ్లను రిక్రూట్ చేయడం జరిగింది. కాబట్టి వారిని ఎప్పుడు రెగ్యూలరైజ్ చేస్తారో చెప్పవలసినదిగా కోరుతున్నాను. చాలా కేసులు కోర్టులల్లో ఉన్నాయి. ప్రభుత్వం కూడా కోర్టులను ఉపయోగించుకొని కొన్ని సార్లు ఆలస్యం చేస్తున్నది. కోర్టులల్లో ఉన్నటువంటి కేసులను కూడా పరిష్కారం చేసి వాళ్లను ఏ రకంగా రెగ్యూలర్ చేస్తారో ప్రభుత్వం చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 19 ఫిబ్రవరి 2016న జి.వో.14ను విడుదల చేసింది. దాని ప్రకారం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వారు ప్రభుత్వ డిపార్టుమెంట్లలో ఎవరైతే ఉన్నారో వాళ్ల జీతాలు ఏ రకంగా పెంచాలన్న దానిపైన నిర్దిష్టమైన సూచనలు చేస్తూ జి.వో. 14ను విడుదల చేయడమైనది. దాని ప్రకారం ప్రస్తుతం వాళ్లకు ఇస్తున్న జీతానికి 50 శాతం పెంచాలని ఆ జి.వోలో చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3687 మంది జూనియర్ లెక్చరర్లకు ఉపయోగపడే విధంగా 24, డిసెంబర్ 2016న జి.వో.409 ద్వారా వాళ్ల జీతాలను రూ.18,000 నుంచి రూ.27,000 లకు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని కూడా రెగ్యూలరైజ్ చేయాలనే ఆలోచనలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు టి.ఆర్.ఎస్. మ్యానిఫెస్టోలోనే చాలా స్పష్టంగా చెప్పారు. టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యూలర్ చేస్తామని చెప్పి చాలా స్పష్టంగా పేర్కొనడమే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మేరకు కాబినెట్‌లో కూడా నిర్ణయం తీసుకొని జూనియర్ కాలేజీలు, డిగ్రీకాలేజీలు, పాలిటెక్నిక్‌కాలేజీలు, ఇతర డిపార్ట్‌మెంట్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేసే ప్రాసెస్‌ను కూడా మేము మొదలుపెట్టాము. ఈ మధ్యకాలంలో కొంత మంది

ఉస్మానియా విద్యాలయానికి సంబంధించిన నాయకులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు మేము తీర్పు వెలువరించేంతవరకు ఈ రెగ్యూలరైజేషన్లను చేపట్టవద్దని ఒక ఆదేశం ఇవ్వడంతో ఆ ప్రాసెస్ ఆగి ఉన్నది. We are committed for the regularization of Junior Lecturers and Lecturers working in Junior colleges and Degree colleges and Polytechnic colleges. ఇది ఎవరో డిమాండ్ చేస్తే వచ్చిన ఆలోచన కాదు. వాళ్ల బాధలు, వాళ్ల కష్టాలను చూసి గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం. ఈ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. కిషన్ రెడ్డిగారు చెప్పినట్లుగా కోర్టు కేసులను అడ్డం పెట్టుకొని కాలయాపన చేయవలసిన అవసరం మాకు లేదు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా వారి సర్వీసును రెగ్యూలరైజ్ చేయాలనే ఆలోచనలో మేము ఉన్నాము.

సభ్యులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, డిగ్రీ కాలేజీలో, పాలిటెక్నికల్ కాలేజీలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల జీతాలు కూడా పెంచమని అడిగారు. ఫైల్ ప్రాసెస్‌లో ఉన్నది. ఫైనాన్స్ అప్రూవల్ రాగానే ఈ బెనిఫిట్‌ను వాళ్లకు కూడా వర్తింప చేసే విధంగా చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సండ్ర వెంకటవీరయ్యగారు మాట్లాడుతూ, సత్తుపల్లిలో బాలికల జూనియర్ కళాశాలలో ఫర్నీచర్ లేదని చెప్పారు. మా కమీషనర్‌గారికి చెప్పి ఈ సంవత్సరం అన్ని జూనియర్ కళాశాలల్లో కూడా మేము ఫర్నీచర్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ల్యాబ్ ఎక్విప్‌మెంట్‌ను కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. అన్ని జూనియర్ కళాశాలల్లో కంప్యూటర్లను ఇచ్చే ఏర్పాట్లను చేస్తున్నాము. బయోమెట్రిక్ సిస్టమ్‌లను, సిసి కెమేరాలను, ఆర్.ఓ. ప్లాంట్లను అన్ని కాలేజీలల్లో ఈ సదుపాయాలను కల్పించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں سابقہ میں جس وقت ریاست تلنگانہ قائم ہونے کے بعد ڈی ایم صاحب کی جانب سے ڈگری کالجس، جونیئر کالجس اور ہائی اسکولس کے بارے میں جو جی او جاری کئے گئے تھے، اور اسی طرح سے جونیئر کالجس اور ڈگری کالجس کے اندر private Lecturers کے تقرر کے تعلق سے، اس بارے میں میں کہنا چاہتا ہوں کہ آپ دیکھتے ہوں گے کہ حیدرآباد اور تلنگانہ کے دیگر اضلاع میں کئی ڈگری کالجس اور جونیئر کالجس کے اندر Lecturers نہیں ہیں۔ اسی طرح سے جو اردو میڈیم جونیئر کالجس اور ڈگری کالجس ہیں وہاں پر اسٹاف بھی نہیں ہے۔ اور حال ہی میں Times of India اور دوسرے اخبارات میں آیا تھا کہ میرے حلقہ نامپلی کا وہاں کے اندر جو آر ڈگری کالج Govt. Degree College for Women, اور وہاں پر بچیاں بھی روڈ پر نکل گئے تھے۔ وہاں Lecturers کی ضرورت تھی، جس کے بعد میں نے حکومت کو اور Higher Education Department کو اطلاع دی تھی۔ وہاں پر 14 Lecturers کی ضرورت تھی جبکہ دیگر کالجس میں surplus تھے۔ میں نمائندگی کرنے کے باوجود آج بھی چاہے حیدرآباد میں ہو یا ریاست تلنگانہ کے دوسرے اضلاع میں ہو، وہاں Lecturers کا تقرر نہیں کیا گیا۔ جونیئر کالجس اور ڈگری کالجس میں Lecturers کی کئی جائیدادیں خالی ہیں، ان کو پُر کیا جانا چاہئے۔ شکریہ۔

**10.20 ఉ.** శ్రీ డి. మనోహర్ రెడ్డి (పెద్దపల్లి):– పెద్దపల్లి పట్టణంలో 2008వ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్ క్రింద ఉర్దూ మీడియం సెక్షన్లను ప్రారంభించారు. అక్కడ చదువుకునే విద్యార్థులు చాలా పేదవారు. వారు ఫీజులు చెల్లించే పరిస్థితుల్లో లేరు. దానివల్ల స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు లేక బోధన కుంటు పడే పరిస్థితులు వచ్చాయి. ప్రభుత్వం తరఫున ఆ పోస్టులను శాంక్షన్ చేసి వారికి జీతాలు ఇచ్చే ఏర్పాటు చేస్తే మైనారిటీ బిడ్డలకు చదువునిచ్చి వారిని ఆదుకున్న వారమవుతాము. దయచేసి గౌరవ ఉప ముఖ్య మంత్రిగారు ఈ విషయంలో వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):– చాలా మంది కాంట్రాక్టు ఉద్యోగులు గాని, కాంట్రాక్టు లెక్చరర్లు గాని ఏజ్ బార్ అయ్యారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లు లేక పి.జి.లు, పి.హెచ్.డి.లు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేసుకునే వారంతా ఏజ్‌బార్ అయిపోయారు. మన ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. వారికి జీతభత్యాలు కూడా పెంచాల్సిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక జూనియర్ కళాశాలలో 2,500 మంది విద్యార్థినులు ఉన్నారు. వారికి డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ లేకపోతే ఆ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ లక్ష్మి గారి చొరవతో మొన్ననే ఆర్.ఓ. ప్లాంట్ పెట్టిచ్చాము. 2,500 మంది విద్యార్థినులకు ఉన్న మూడు బాత్ రూముల్లోనే వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. చాలా జూనియర్ కళాశాలల్లో ఇలాంటి ఇబ్బందులే ఉన్నాయి. కాబట్టి అలాంటి కళాశాలలకు దయచేసి బిల్డింగ్స్, బాత్‌రూమ్స్, ఫర్నీచర్ వంటివి ఏర్పాటు చేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వ కళాశాలల్లో మంచి లెక్చరర్లు ఉండి సరైన సౌకర్యాలు లేనందుకు చాలా మంది ప్రైవేట్ కళాశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. దాని మీద దృష్టి పెట్టాలి. ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు చెందిన యాజమాన్యం ఒక్కొక్కరు 100, 150 జూనియర్ కళాశాలలను నడుపుతున్నారు.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్ష రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయడం జరిగింది. చాలా జూనియర్ కళాశాలలకు టాయిలెట్ బ్లాకులు మంజూరు చేశాము. ఫర్నిచర్, బయో మెట్రిక్ సిస్టమ్స్, సి.సి. కెమేరాలు, ఆర్.ఓ. ప్లాంట్స్ మంజూరు ఇచ్చాము. చాలా జూనియర్ కళాశాలలకు ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద సొంత భవనాల నిర్మాణం కోసం ఎక్కడైతే ప్రభుత్వ భూమి లభ్యమవుతుందో అక్కడ నిధులు విడుదల

చేయడం జరిగింది. దేశంలోనే ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ను తెలంగాణలో ఒక మోడల్ ఎడ్యుకేషన్గా తయారు చేయాలనే ఆలోచనతో ఒక ఫోకస్ అప్రోచ్తో ఇంటర్మీడియట్లో అన్ని వసతులు కల్పించే ఏర్పాటు చేస్తున్నాము. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ను ఫ్రీ ఎడ్యుకేషన్ చేశాము. ఇంటర్మీడియట్లో ఫ్రీ బుక్స్ను కూడా విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతోంది. చాలా జూనియర్ కళాశాలల్లో ఇంకా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రత్యేకించి హైదరాబాద్ లాంటి పట్టణంలో గాని, మహబూబ్నగర్ లాంటి టౌన్స్లో గాని బాలికలు జూనియర్ కళాశాలల్లో ఇప్పుడున్న మౌలిక వసతులు సరిపోవడం లేదన్నారు. తప్పకుండా ప్రభుత్వం వాటన్నింటిని కూడా అధిగమించేలా ప్రతి జూనియర్ కాలేజ్ వైజ్ ఒక ప్రొఫైల్ తయారు చేసి ఆ ప్రొఫైల్ ప్రకారం జూనియర్ కళాశాలలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలని ఆలోచిస్తున్నాము, అందుకు కావాల్సిన నిధులను కూడా సమకూరుస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల విషయంలో గాని, కాంట్రాక్ట్ లెక్చరర్ల విషయంలో గాని రెగ్యులరైజేషన్కు సంబంధించి ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. ప్రభుత్వం వారి రెగ్యులరైజేషన్కు కట్టుబడి ఉంది. ఎంత తొందరగా అయితే అంత తొందరగా హైకోర్టు నుంచి అనుమతులు తీసుకు వచ్చి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎక్కడున్నా జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లను పెట్టిన తరువాత కూడా ఇంకా స్టాఫ్ అవసరముంటే అక్కడ గెస్ట్ లెక్చరర్లను తీసుకోమని ప్రిన్సిపల్స్ను మేము ఆథరైజ్డ్ చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రసూతి సెలవుల బెనిఫిట్ ఎక్స్టెండ్ చేసే అవకాశం లేదు. దాన్ని పరిశీలిస్తాము.

## ఐ.కె.పి. మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వర్కర్ల జీతాలు

*ప్రశ్న నెం.110(155-సి)

సర్వశ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), గోవర్ధన్ బాజిరెడ్డి (నిజామాబాద్-రూరల్):– పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ప్రభుత్వం రాష్ట్రంలోని ఐ.కె.పి., ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వర్కర్ల జీతాలను పెంచిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) ఐ.కె.పి., ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వర్కర్ల జీతాల పెరుగుదలతో నెలకు అదనంగా ఖర్చు చేస్తున్న మొత్తం పరిమాణం ఎంత ?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):–** అ) అవునండీ.

ఆ) ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఉద్యోగులకు, 04-08-2016 తేదీ గల పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, జి.ఓ.ఎం ఎస్.నెం.60 ద్వారా ప్రభుత్వం 2016, ఆగస్టు 1వ తేదీ నుండి జీతాలను పెంచింది.

i) ఫీల్డ్ అసిస్టెంట్ల (జిపి స్థాయిలో పని చేస్తున్న వారు) జీతాలను నెలకు రూ.6,290/- నుండి రూ.10,000/-లకు పెంచడమయింది.

ii) నిర్ణీత పదవీకాల ఉద్యోగులకు (రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పని చేస్తున్న వారు) ప్రస్తుత స్థూల జీత భత్యాలపై 30 శాతానికి జీతాలను పెంచడమయింది.

ఇందిరా క్రాంతి పథం (ఎస్.ఇ.ఆర్.పి.) ఉద్యోగుల కోసం, 04-08-2016 తేదీ గల పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభి వృద్ధి శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.61 ద్వారా ప్రభుత్వం, 2016, ఆగస్టు 1వ తేదీ నుండి జీతాలను ఈ క్రింది విధంగా పెంచింది.

i) మండల సమాఖ్య క్లస్టర్ కో-ఆర్డినేటర్ల (ఎం.ఎస్.సి.సిలు) కేటగిరీలో ఉద్యోగుల వేతనం రూ.12,000/-లుగా ఉంటుంది.

ii) ఇతర నిర్ణీత పదవీ కాల కేటగిరీల ఉద్యోగుల జీతాలను, పారితోషికం, ఎస్.ఆర్.ఎ., ఇ.పి.ఎఫ్.తో పాటు ప్రస్తుత వేతనంలో 30 శాతానికి పెంచడమయింది.

ఇ) ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఉద్యోగుల కోసం నెలకు పెంచిన జీతాలకై అవసరమైన అదనపు మొత్తం రూ.4.35 కోట్లు. ఇందిరా క్రాంతి పథం (ఎస్.ఇ.ఆర్.పి ) ఉద్యోగుల కోసం రూ.2.14 కోట్లు.

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి:– గ్రామ స్థాయిలో అన్ని విధాలా చాలా గట్టిగా పని చేస్తున్న సంఘాలు ఏవైతే ఉన్నాయో అవి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్., ఇంకా ఐ.కె.పి., సెర్ప్ సంస్థలు. వీళ్ల డిమాండ్ ప్రకారం వీరికి గౌరవ ముఖ్యమంత్రి గారు 30 శాతం జీతాలు పెంచడం వాస్తవమేనా అని నేను ప్రశ్నించాను. గౌరవ మంత్రి గారు దానికి సమాధానం కూడా చెప్పారు. వివరంగా కొన్ని విషయాలను చెప్పాల్సిన బాధ్యత నా పైన ఉంది. గ్రామ స్థాయిలో యాక్టివ్గా పార్టిసిపేట్ చేస్తూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యమంలో పార్టిసిపేట్ చేసి ప్రభుత్వం

చేసే అన్ని కార్యక్రమాల్లో ఈ సంఘాలున్నాయని నేను తెలియజేస్తున్నాను. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో 4,283 మంది, సెర్ఫ్‌లో 3,400 మంది, ఫీల్డ్ అసిస్టెంట్లు 18,000 మంది పని చేస్తున్నారు. వీళ్లంతా కూడా గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరితో అటాచ్‌మెంట్ పెంచుకొని ఏ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇచ్చినా వాటన్నింటినీ తు.చ. తప్పకుండా చేస్తున్నారు. గత 12 సంవత్సరాల నుంచి పని చేస్తున్న విలేజ్ బుక్ కీపర్‌లకు రూ. 500 నుంచి రూ. 600 మాత్రమే జీతాలు ఇస్తున్నందున వారికి కూడా ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు సమానంగా వేతనం ఇవ్వాలని విలేజ్ బుక్ కీపర్స్ వారు కోరుతున్నారు. కూలీలకు ఇచ్చేంత అమౌంట్ కూడా తమకు లేదని వారు అంటున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని అడుగుతున్నాను. పొదుపు సంఘాలను స్ట్రాంగ్‌గా తయారు చేయడంలో, మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసి సమాజంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో వారిని భాగస్వాములుగా చేయడంలో వి.బి.కె.ల పాత్ర ఉన్నట్టుగానే, ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యం చేయడమే కాక హరిత హారం లాంటి కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యం చేయడంలో సెర్ఫ్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. సంస్థల పాత్ర కూడా ఉంది. వీరంతా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా బ్రహ్మాండంగా పని చేశారు. వీరు పనులు చేశారు, పనులు చేయకుండా డిమాండ్స్ అడగడం కూడా కరెక్ట్ కాదు. వీరంతా ముఖ్యమంత్రి గారి మీద నమ్మకం పెట్టుకున్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. అదే విధంగా ముఖ్యమంత్రి గారు సహృదయంతో అందరి వేతనాలు పెంచుతున్నారు. గత ప్రభుత్వాలు 12 సంవత్సరాల నుంచి చేయని పనిని గత ఆగస్టులో ఒక నిర్ణయంతో 30 శాతం జీతాలు పెంచిన ఘనత కె.సి.ఆర్. గారికే దక్కింది.

**10.30 ఉ.** తెలంగాణలో నాలుగు వేల ఆరు వందల డెబ్బై సమాఖ్యలు, నాలుగు లక్షల నలభై వేల స్వయం సహాయక సంఘాలు విజయవంతంగా పనిచేస్తున్నాయి. వీళ్లకు న్యాయం చెయ్యాలంటే వాళ్ల డిమాండ్స్‌ను తీర్చాలి. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్‌లో 186 వర్క్స్‌ని పెట్టడం జరిగింది. వాటిలో కొన్ని పనికి వచ్చేవి ఉన్నాయి, కొన్ని పనికి రానివి ఉన్నాయి. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. పథకాన్ని రైతాంగానికి అనుసంధానం చెయ్యాలని కోరుతున్నారు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఐ.కే.పి. వర్కర్స్‌కి రెండు వేల రూపాయల జీతం ఇస్తున్నారు, వారికి కనీసం పది వేల రూపాయల జీతం ఇవ్వాలి. వాళ్లు కీలకమైన భూమికను పోషిస్తున్నారు. అదే విధంగా ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. పథకానికి సంబంధించి సిబ్బందికి జీతాలు సరిపోవడం లేదు. వారి వేతనాలను కనీసం పదిహేను వేల రూపాయలకు పెంచాలని కోరుతున్నాను.

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): అధ్యక్షా, ఐ.కే.పి. సిబ్బందికి ఇప్పుడున్న జీతాలకు అదనంగా జీతాలు పెంచి, కొన్ని ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యం. సుధీర్ రెడ్డి (మేడ్చల్):– అధ్యక్షా, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. పథకం క్రింద గ్రామాలలో ఉన్నటువంటి ఎస్సీ బస్తీలలో రోడ్లు వెయ్యడానికి ప్రభుత్వం పరంగా అనుమతి ఉంది. ఎస్సీ బస్తీలతోపాటు మిగతా ప్రాంతాలలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. పథకం ద్వారా రోడ్లు వేస్తే, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పేదలకు కూడా ఉపయోగపడుతుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :– అధ్యక్షా, రాష్ట్రంలో ఐ.కే.పి., ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. వర్కర్స్‌కి సంబంధించి, వివిధ స్థాయిలలో పనిచేస్తున్న వారికి, వారి స్థాయిలను బట్టి వేతనాలను ఇస్తున్నామని చెప్పారు. మన రాష్ట్రంలో కంటే ఇతర రాష్ట్రాలలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్., ఐ.కే.పి. సిబ్బందికి వేతనాలు ఎక్కువ ఇస్తున్నారా? వారికి వేతనాలను కేంద్రప్రభుత్వం ఇస్తుందా లేక రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా? గ్రామీణ ప్రాంతాలలో తక్కువ వేతనాలు ఇవ్వడం వల్ల పనులు జరిగే దగ్గర అవినీతికి పాల్పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి వేతనాలివ్వాలి. ఐ.కే.పి. సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుకి సంబంధించి కమీషన్ రాక ...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ జూపల్లి కృష్ణారావు :– అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు, హనుమంత్ షిండే గారు, సుధీర్ రెడ్డి గారు, సండ్ర వెంకట వీరయ్య గారు మాట్లాడారు. ఐ.కే.పి., ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. వర్కర్ల సమస్యలను గురించి ప్రస్తావించడం జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్, సెర్ప్‌కి సంబంధించి పనిచేస్తున్న ఉద్యోగులు సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారని, వారి డిమాండ్స్ దశాబ్ద కాలంగా ఉన్నాయని, వారి డిమాండ్లను పట్టించుకోని కారణంగా గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో, వాళ్ల జీతాలను పెంచడం జరిగింది. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 7402 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ పనిచేస్తున్నారు. వారితోబాటు మిగతా ఎంప్లాయిస్‌ని కూడా కలిపితే మొత్తం 11,415

ఉన్నారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్స్‌కి సంబంధించి రూ. 6290 ఉన్న జీతాన్ని ఇప్పుడు పది వేల రూపాయలకు పెంచడం జరిగింది. వాళ్లు డిమాండ్ చేసిన దానికంటే ఎక్కువగా గౌరవ ముఖ్యమంత్రి గారు జీతాలను పెంచారు. అదే విధంగా ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్స్, కోఆర్డినేటర్స్, ఏపీడీలు ఈ విధంగా 15 రకాల ఉద్యోగులకు సంబంధించిన జీతాలను పెంచడం జరిగింది. రూ.24,000 జీతం తీసుకుంటున్న వారికి రూ. 31,000 జీతం ఇస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్స్‌కి సంబంధించి రూ. 15000 నుండి రూ. 19000కు జీతభత్యాలను పెంచడం జరిగింది. భారతదేశంలోని ఏ రాష్ట్రం పెంచనటువంటి విధంగా మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారు పెంచారు. వారు చేస్తున్న పనిని, తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి పాత్రను దృష్టిలో పెట్టుకొని, అదే విధంగా ఈ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు, రైతులకు మేలు జరుగుతుందని వారి జీతాలను పెంచడం జరిగింది. ఐకేపికి సంబంధించి ప్రాజెక్ట్ మేనేజర్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్స్, కమ్యూనిటి కో ఆర్డినేటర్స్, బుక్ కీపర్స్ ఈ విధంగా మొత్తం 4164 మంది ఉన్నారు. గతంలో ప్రాజెక్ట్ మేనేజర్స్‌కి రూ. 42000 జీతం ఉంటే దాన్ని రూ. 55800 లకు పెంచడం జరిగింది. అదే విధంగా అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్స్‌కి, మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్స్‌కు అయిదు వేల రూపాయల చొప్పున, జీతభత్యాలను పెంచడం జరిగింది. వీళ్లు కూడా గతంలో వివిధ రకాల పనులు చేసేవారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కువ జీతాలను ఇస్తున్నారా అని సండ్రవెంకట వీరయ్య గారు అడిగారు. సెర్ప్ ఎంప్లాయిస్‌కి సంబంధించి మన రాష్ట్రంలో అత్యధికంగా జీతాలను పెంచడం జరిగింది. పక్క రాష్ట్రాలలో గతంలో ఉన్నటువంటి జీతభత్యాలే ఉన్నాయి. ఒక్క రూపాయి కూడా పెంచలేదు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల కంటే ఎక్కువగా ఇస్తున్నాము. విలేజ్ బుక్ కీపర్స్‌కి సంబంధించిన జీతభత్యాలను కూడా పెంచాలని గౌరవ సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు ప్రస్తావించారు. విలేజ్ బుక్‌కీపర్స్ ప్రభుత్వ సెర్ప్ ఉద్యోగులు కారు. గ్రామస్థాయిలో ఉన్నటువంటి విలేజ్ ఆర్గనైజేషన్స్ ఏవైతే ఉన్నాయో అంటే, గ్రామ సమాఖ్యలు వీళ్లను అపాయింట్ చేసుకుంటారు. గ్రామ సమాఖ్య వ్యవహారాలు చూడడం కోసం, గ్రామ సమాఖ్య అకౌంట్స్ చూడడం కోసం, ఆ సమాఖ్యల యొక్క వివిధ వ్యవహారాలు, వ్యాపారాల కోసం విలేజ్ బుక్ కీపర్స్‌ను నియమించుకుంటారు. వాళ్లు మొత్తం 18,396 మంది ఉన్నారు. సెర్ప్‌తో వీరికి సంబంధం లేదు. వారి ఇష్యూని కన్సిడర్ చేయడానికి వీలు లేదు.

**10.40 ఉ.** ఎవరైతే ప్రభుత్వపరంగా సెర్ప్ ద్వారా పనిచేస్తున్నారో వారందరికీ అన్ని రకాల కేటగిరీలకు పెంచడం జరిగింది. వీరు చేస్తున్న పనులేమిటంటే మహిళలను మహిళా సాధికారత, వారియొక్క చైతన్యం పెంచే ప్రయత్నం చేస్తారు. భారతదేశంలో సగభాగం మహిళలు ఉన్నందున వారి విద్యకు సంబంధించి గానీ, మూఢాచారాలకు సంబంధించి గానీ, వారి ఆర్థిక శక్తి పెంచడం కోసం వివిధ రకాలు ఉద్యోగులు తోడపుతున్నారు.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ మహిళా సంఘాలకు సంబంధించి వీరు పనిచేస్తున్న వాటిల్లో బ్యాంకు లింకేజీ చేస్తున్నారు. 2016–17 సంవత్సరానికి సంబంధించి సెర్ప్ ఉద్యోగులు మహిళా సంఘాలకు SHG గ్రూపులకు రూ. 5,852 కోట్ల ఫైనాన్స్ కూడా టార్గెట్ పెట్టుకుంటే ఇందులో 3 లక్షలా 27వేల 419 సంఘాలకు రూ. 2,548 కోట్లు రుణ సహాయం కూడా ఇప్పించడం జరిగింది. అట్లాగే స్త్రీనిధి ద్వారా ఐ.కె.పి. సంఘాలకు కోఆర్డినేట్ చేసే విధంగా వ్యవహరిస్తూ ఆ స్కీంను బ్యాంకు ద్వారా రూ. 1600 కోట్లు అచీవ్ చేయడం జరిగింది. వీరియొక్క వివిధ రకాల పనులకు, వారియొక్క ఆర్థిక శక్తి పెంచడం కొరకు, కుటీర పరిశ్రమలకు, ట్రైనింగ్ ఇవ్వడం వంటి వాటిల్లో వారి పాత్రను పోషిస్తుంటారు.

ఇన్‌స్టిట్యూషన్ బిల్డింగ్స్ రాష్ట్రంలో రూ. 47 లక్షలా 66 వేల సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులున్నాయి. ఇందులో 4 లక్షలా 34 వేల SHG గ్రూపులున్నాయి. మొత్తం 18,322 గ్రామాలలో రకరకాల కార్యక్రమాలు చేస్తున్నారు. SHG గ్రూపులు గ్రామస్థాయిలో డీమానిటైజేషన్ గురించి కూడా వీరి సేవలు వినియోగించుకునే కార్యక్రమం చేస్తున్నాం. అట్లాగే డీమానిటైజేషన్ వ్యవహారంలో కూడా ఉపాధిహామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరత్రా కూడా ప్రజలకు అవగాహన కల్పించి వారియొక్క పాత్రను పోషించే కార్యక్రమం చేస్తున్నారు. అట్లాగే ఆసరా పెన్షన్ల గురించి ఉమెన్ గ్రూపులతోబాటు ఉపాధిహామీ వారి సేవలు కూడా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాము.

గౌరవ సభ్యులు రోడ్ల గురించి మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ నిధుల ద్వారా సి.సి రోడ్లు సుమారుగా అయిదారు వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి వేస్తాము. ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి గానీ, ఎంపీ లాడ్స్ నుంచి గానీ, గ్రామపంచాయతీ ఫండ్స్ నుంచి గానీ నిధులు తీసుకొని గ్రామీణ వాతావరణాన్ని మార్చే దిశగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ రెండు రకాల ఉద్యోగులకు సంబంధించి, సెర్ప్‌కి సంబంధించి, అట్లాగే నరేగా ఉద్యోగులకు

సంబంధించి పెద్దఎత్తున కార్యక్రమం చేస్తున్నాము. ఈ ఆర్థిక సంవత్సరం, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలకు సెర్ప్ ఉద్యోగులు, మహిళాగ్రూపులు అట్లాగే NREGS ఉద్యోగుల సహాయ సహకారాలు తీసుకుంటూ వచ్చే రెండు సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి గారి మానసపుత్రికగా భావించే హరితహారం ప్రోగ్రాంను ప్రభుత్వ అంచనాల మేరకు ఆశించిన స్థాయిలో వారందరిని భాగస్వామ్యంచేసి వందశాతం టార్గెట్ పూర్తిచేసే ప్రయత్నం చేస్తాము. అట్లాగే రాబోయే రెండు సంవత్సరాలలో అంటే 2018 అక్టోబర్, 2వ తేదీనాటికి భారతదేశంలోనే నాల్గవ రాష్ట్రంగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టి దానితో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ గ్రామాలను ఏర్పాటు చేయడం కోసం వందశాతం ప్రయత్నంచేసి భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని వివిధ అంశాలలో ఏ విధంగానైతే భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందో అది మిషన్ కాకతీయ కావచ్చు ఇతరత్రా కావచ్చు. అదే విధంగా గ్రామీణ వాతావరణాన్ని టోటల్‌గా మార్పు తెచ్చే విధంగా మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛతను సాధించడం కోసమే వీరందరినీ ఉపయోగించుకోవడం కోసమే గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో అడిగిన దానికంటే కూడా ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది.

MR.SPEAKER: Now, Question No.146 Minister for Agriculture.

## వ్యవసాయ పాలిటెక్నిక్‌లు

*ప్రశ్న నెం.111(146 – సి)

సర్వశ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి), ఆరూరి రమేష్ (వర్ధన్నపేట్):– వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రవిభజన తరువాత మంజూరైన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల సంఖ్య ఎంత;

ఆ) వాటిని ఏర్పాటు చేయడం కోసం గుర్తించిన ప్రదేశాలు ఏమిటి;

ఇ) ఆ వివరాలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):**

అ ) అవునండీ. 4 కళాశాలలు.

ఆ ) జమ్మికుంట, కరీంనగర్ జిల్లా, తోర్నాల, సిద్దిపేట జిల్లా, సర్దాపూర్, సిరిసిల్ల జిల్లా, మల్‌తుమ్మెద, కామారెడ్డి జిల్లా.

ఇ) ప్రతి పాలిటెక్నిక్ కళాశాలలో 30 మంది విద్యార్థుల ప్రవేశాలతో 2015–16 సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించడమయింది.

శ్రీ దుర్గం చిన్నయ్య:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నారు. అటువంటి సందర్భంలో యువతకు ఇంతకు ముందు అయితే ప్రైవేట్ ఉద్యోగాలు, సాఫ్ట్‌వేర్ జాబుల మీద ఆసక్తి ఉండేది. కానీ రానురాను యువత కూడా వ్యవసాయం పట్ల ఆసక్తితో బి.ఎస్.సి అగ్రికల్చర్ గానీ, పాలిటెక్నిక్ చేద్దామనే ఆలోచనతో ఉన్నారు. యువతకు మన తెలంగాణ రాష్ట్ర విభజన తరువాత ఎన్ని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశారని మంత్రిగారిని సవివరంగా కోరుతూ, అట్లాగే కరీంనగర్, వరంగల్ మరియు హైదరాబాదు రాజధానికి దగ్గరలో ఉన్న జిల్లాలకే మూడు, నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు ఇస్తున్నారా లేదంటే వెనుకబడిన మా బెల్లంపల్లి నియోజకవర్గంలో పేద రైతులు ఉన్నారు కాబట్టి అక్కడ కూడా ఏమైనా పాలిటెక్నిక్ కళాశాలను ఇస్తున్నారా అని అడుగుతున్నాను. అట్లాగే ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఇస్తామన్నారు. అలాగే కృషివిజ్ఞాన్ కేంద్రాలు కూడా ప్రతి జిల్లాకు ఒకటి ఇస్తామని మన ముఖ్యమంత్రి గారు చెప్పారు. మా మంచిర్యాలకు సంబంధించి బెల్లంపల్లి నియోజకవర్గంలో 250 ఎకరాలు 1981 సంవత్సరంలో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం పెట్టడం జరిగింది. రానురాను ఇప్పుడు అక్కడ ఒక వాచ్‌మెన్ తప్ప ఎవరూ లేరు. అక్కడ హార్టీకల్చర్‌కి చెందిన పెద్ద మామిడి తోట ఉన్నప్పటికి దానిని కూడా అధికారులు పట్టించుకోనందున అది నిర్వీర్యం అయింది. దానిని పునరుద్ధరించాలి. అట్లాగే కృషి విజ్ఞాన్ కేంద్రం కావాలని అక్కడ డా.విరోజ్‌రావు గారని మా ప్రాంతపు డెప్యూటీ డైరెక్టర్ జయశంకర్ గారి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ చాలా ప్రయత్నం చేశారు. దయచేసి కృషి విజ్ఞాన కేంద్రాన్ని బెల్లంపల్లికి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆరూరి రమేష్:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయానా రైతుబిడ్డ. ఈ రాష్ట్రంలో వందకి ఎనభై శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారనే ఒక మంచి ఉద్దేశంతో నూతనంగా 4 పాలిటెక్నిక్ కళాశాలలను ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి? ప్రైవేట్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి? ఉంటే విద్యార్థుల సంఖ్య ఎంత? పాలిటెక్నిక్ కళాశాలలు స్థాపించాం, గతంలో కూడా ఉన్నాయి కానీ బి.ఎస్.సి అగ్రికల్చర్‌లో ఈ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎంత మందికి ఎన్ని సీట్లు ఇస్తున్నారో గౌరవ మంత్రిగారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రభుత్వమేమైనా చర్యలు తీసుకుంటున్నదా? ముఖ్యంగా వరంగల్ జిల్లాలో రీసర్చ్ సెంటర్, పాలిటెక్నిక్ కళాశాల ఉంది. నా నియోజకవర్గంలో ఈ మధ్యనే డెప్యూటీ సీ.ఎం గారు అగ్రికల్చర్ కళాశాలను ప్రారంభించారు. ఆ కళాశాలకు పర్మినెంట్ బిల్డింగును మంజూరుచేసి, సిబ్బందిని కూడా కావలసినంత మందిని నియమిస్తే వ్యవసాయంపై ఆధారపడుతున్న ఆ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందడానికి వ్యవసాయదారులకు, రైతులకు సూచనలు, సలహాలు దొరకడంతోబాటు విద్యార్థులకు అక్కడే పై చదువులు చదువుకునే అవకాశమున్నది కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి):– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 2015 సంవత్సరంలో మిషన్ కాకతీయ ప్రోగ్రాంలో మా నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో మా ప్రాంతంలో మొత్తం రైతులున్నారు కాబట్టి పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేస్తే మాకు లాభం జరుగుతుందని అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేసినందుకు వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

10.50 ఉ.

ప్రారంభించారు, క్లాసెస్ నడుస్తున్నాయి. అంతకు ముందు ఉన్న సీడ్ ఫామ్‌లో క్లాసెస్ నడుస్తున్నాయి, బిల్డింగ్ లేదు. ఎన్నిరోజుల్లోగా నూతన భవనాన్ని అందిస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. పాలిటెక్నిక్ కళాశాలను శాంక్షన్ చేశాము. విద్యార్థులు చదువును ముగించుకొని బయటకు వస్తున్నారు. మన రాష్ట్రంలో ఎ.ఈ.వో. పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రావడం జరిగింది. ఆ ఉద్యోగాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎంత పర్సెంటేజీని ఇవ్వబోతున్నారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. మాల్ తుమ్మెదలో శాంక్షన్ చేసిన కాలేజీలో అక్కడ 800 ఎకరాల సీడ్ ఫామ్ ఉంది. అది కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సీడ్ ఫామ్. ముఖ్యమంత్రిగారి, మంత్రిగారి చొరవవల్ల అది మంచిగా పనిచేస్తోంది. అక్కడే 60 ఎకరాల్లో హార్టికల్చర్‌ను కూడా చేపడుతున్నారు. 2000 ఎకరాల ల్యాండ్ అక్కడ ఉన్నది. అక్కడ అగ్రికల్చర్, హార్టికల్చర్ బి.ఎస్సీ కోర్సులకు అవకాశం కల్పిస్తారా? అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూర్):– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని ఆధునిక వ్యవసాయ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి గారి మహా సంకల్పానికి నా ధన్యవాదాలు. వ్యవసాయ రంగాన్ని విస్తరించాలనే భావనతో మిషన్ కాకతీయ ద్వారా, భవిష్యత్ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని నీటి వనరుల కేంద్రంగా తీర్చిదిద్దబోతున్న సందర్భంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలనేవి ప్రాథమిక అవసరంగా గుర్తుంచుకోవాల్సి ఉంది. ప్రతి జిల్లాలో ఐ.టి.ఐ., ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్న విధంగానే వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈరోజు చదువుకున్న ఏ ఒక్కరినైనా మీరేమి చేస్తారని అడిగితే ప్రతి ఒక్కరు ఇంజనీర్, డాక్టరును అవుతానని అంటారే కానీ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రైతునౌతానని ఎవరూ చెప్పడం లేదు. రేపు ఈ కళాశాలల నుంచి వచ్చే వారు ధైర్యంగా ఈ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రైతునౌతానని అనే భావన కలగాలంటే వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉంది. నా నియోజకవర్గం లో లోయర్ మానేరు ఉంది. మా మానుకొండ నియోజకవర్గంలో లభించే విత్తనాలకు అంతర్జాతీయ పేరు, ప్రఖ్యాతులు ఉన్నాయి. మా నియోజకవర్గానికి వ్యవసాయ కళాశాల కావాలని గతంలోనే మంత్రి గారిని కోరడం జరిగింది. ఈ విషయమై తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో ఎన్ని పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయని గౌరవ సభ్యులు దుర్గం చిన్నయ్య గారడిగారు. తెలంగాణ రాష్ట్రంలో 13 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. వారి ప్రాంతంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కావాలని కోరిన విషయాన్ని అవసరాన్ని బట్టి పరిశీలిస్తాము. అదే విధంగా కూడా కె.వి.కె. కావాలని అడిగారు. జిల్లాల విభజన తరువాత ప్రతి జిల్లాకు ఒక కె.వి.కె. కావాలని మన ముఖ్యమంత్రి గారే స్వయంగా కేంద్రమంత్రి వర్యులకు ఉత్తరం వ్రాశారు. ఆ సమయంలోనే బెల్లంపల్లిలో కూడా కె.వి.కె కావాలని కేంద్రాన్ని కోరడం జరిగింది.

ఆరూరి రమేష్‌గారడిగిన ప్రశ్నకు సమాధానంగా, మన రాష్ట్ర వ్యాప్తంగా 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. వాటిలో సీట్ల సంఖ్య – 475. ప్రైవేట్ కళాశాలలు –11 ఉన్నాయి. వాటిలో సీట్ల సంఖ్య–570. పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న వారికి అగ్రికల్చర్ కళాశాలలో 15 శాతం సీట్లను అనగా 47 సీట్లను పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న వారికి కేటాయించడం జరుగుతుంది. రవీందర్ రెడ్డి గారు బిల్డింగ్‌ల విషయాన్ని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారం మాల్‌తుమ్మెదకు–25 ఎకరాలు, జమ్మికుంటకు 14 ఎకరాలు, ధోర్నాలకు 28 ఎకరాలు, సర్ధాపూర్ –సిరిసిల్లకు –12.5 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఇప్పటికే జమ్మికుంట,

థోర్నాలలోని రెండు కాలేజీల బిల్డింగ్స్ నిర్మాణం కొరకు ఆరు కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. అవి త్వరలోనే పూర్తవుతాయని మనవి. జమ్మికుంటకు రూ. 2.7 కోట్లు కేటాయించడం జరిగింది. రేపు జూన్ మాసం వరకు అది పూర్తౌతుంది. గౌరవ సభ్యులు రవిందర్ రెడ్డి గారడిగినట్లు అగ్రికల్చర్ ఫామ్‌లోని 25 ఎకరాల స్థలాన్ని యూనివర్సిటి కోసం కేటాయించడం జరిగింది. త్వరలోనే హాస్టల్ మరియు కళాశాల కోసం 7 కోట్ల రూపాయలను కేటాయించడం జరుగుతుంది. త్వరలోనే టెండర్లను పిలిచి నిర్మాణాలను చేపడుతాము.

ఇప్పటి వరకు గత ప్రభుత్వాలు కొత్త పోస్టులను భర్తీ చేయలేదు, గతంలో ఉన్న పోస్టులనే భర్తీ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌ను బలపరచడానికి, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, 2000 హెక్టార్లకు ఒకవ్యవసాయ విస్తరణ అధికారి ఉండే విధంగా ముఖ్యమంత్రి గారు ప్లాన్ చేసి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలిచ్చి కొత్తగా 1000 ఎ.ఈ.ఒ. పోస్టులకు శాంక్షన్ ఇచ్చారు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాతనే 1000 ఎ.ఈ.ఒ. కొత్త పోస్టులను శాంక్షన్ ఇవ్వడంతో బాటుగా గతంలో ఖాళీగా ఉన్న 311 పోస్టులను కలిపి మొత్తంగా 1,311 ఎ.ఈ.ఒ. పోస్టులను మంజూరు చేయడంతోబాటు, 120 ఖాళీగా ఉన్న మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు, 75– హర్టికల్చర్ పోస్టులు శాంక్షన్ చేశారు. 10 ఎ.ఈ.ఒ. పోస్టుల్లో 4:1:5 ప్రకారం అనగా 4 పోస్టులు బిఎస్సీ అగ్రికల్చర్ వాళ్లకి, ఒక సీటు అగ్రికల్చర్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ వారికి, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, సీడ్ టెక్నాలజీని కలుపుకొని వారికి 5 సీట్లు కేటాయించడం జరుగుతుంది.

మేము ఆ ధామాషా ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేశాము. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సెలక్షన్ కూడా జరిగింది. వీటిపై హైకోర్టులో ఉన్న లిటిగేషన్ తొలగిపోగానే వారందరిని భర్తీ చేసుకొని పోస్టింగ్స్ ఇస్తాము. కొత్తగా పాలిటెక్నిక్ కళాశాల కావాలని రసమయి బాలకిషన్ కోరిన విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి 4 కాలేజీలను ఇస్తాము. విద్యార్థులు చదువు పూర్తి చేసుకున్న తరువాత ఉద్యోగావకాశాలు కల్పించాలి కాబట్టి ఎక్కడెక్కడ అవసరం ఉన్నదనే విషయాన్ని పరిశీలించి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ జలగం వెంకటరావు (కొత్త గూడెం): అధ్యక్షా, ట్రైబల్ ఏరియాలోని మా భద్రాద్రి–కొత్త గూడెం జిల్లాలో హార్టికల్చర్‌కు బాగా స్కోప్ ఉంది. మాకు ఇంతకు ముందే హార్టికల్చర్ కళాశాల ఉంది. ట్రైబల్ ఏరియాలోని నియోజకవర్గాల హెడ్ క్వార్టర్లలో క్రాఫ్టింగ్, షార్ట్ టర్మ్ కోర్సులను స్కిల్ సెంటర్స్ ద్వారా ఏర్పాటు చేసినట్లైతే గిరిజన పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. మంత్రి గారు దయచేసి ఈ విషయమై సమాధానం చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:– అధ్యక్షా, ఇనిస్టిట్యూట్స్‌ని నెలకొల్పే సమయంలో అక్కడ ఉన్న పరిస్థితిని, వాతావరణాన్ని బట్టి గౌరవ సభ్యులు వెంకటరావు గారు చెప్పిన అంశాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

**11.00 ఉ.**

## పారిశ్రామిక హెల్త్ క్లినిక్ విధానం

*ప్రశ్న నెం. 113 (2149)

సర్వశ్రీ చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), ఆరూరి రమేష్, కోనేరు కోనప్ప (సిర్‌పూర్): – సమాచార సాంకేతిక, విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఖాయిలా పరిశ్రమలను పునరుద్ధరించడానికి పారిశ్రామిక ఆరోగ్య క్లినిక్‌ల విధానాన్ని తీసుకువచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేయడవునుతుంది?

**సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):–**

అ) అవునండీ. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక సంస్థల (ఎం.ఎస్.ఎం.ఇ) రంగంలో ఖాయిలాను, ఆరంభపు ఖాయిలాలను ఎదుర్కోవడానికి, వాటిని పునరుద్ధరించేందుకు సంస్థాగత యంత్రాంగం ఏర్పాటును రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆ) దీనిని చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

ఇ) పథకం వివరాలను, అమలు నమూనాను, వాస్తవ స్వరూపాన్ని మదింపు చేయడవుతున్నది.

శ్రీ చింతా ప్రభాకర్ :– అధ్యక్షా, రాష్ట్రంలో చాలా కంపెనీలు మూతపడి అందుకు సంబంధించిన కారణాలు రకరకాలుగా ఉండి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ

విషయంలో ఆరోగ్య క్లీనింగ్‌కి సంబంధించిన ఆలోచన మంచిది. తద్వారా ఎన్ని కంపెనీలను తెరిపించే ఆలోచన చేస్తున్నారు? పవర్ బిల్లు ఎక్కువ భారమవుతుందన్నందున కొన్ని కంపెనీలు పవర్ బిల్ కట్టలేని పరిస్థితుల్లో మూతపడ్డాయి. అటువంటి కంపెనీలు తెరవడం వలన ఎంత మందికి ఉపాధి దొరుకుతుందని సమాచార సాంకేతిక, విజ్ఞాన శాఖామంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆరూరి రమేష్:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత తెలంగాణ రాష్ట్రంలోని పరిశ్రమలు మూతపడి శిథిలావస్థలో ఉన్న తరుణంలో గత ప్రభుత్వాలు, గత పాలకులు పరిశ్రమలను పట్టించుకోని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కె. చంద్ర శేఖర రావు గారు, ఐటి శాఖామాత్యులు తారక రామారావు గారు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ చిన్న పరిశ్రమలను మళ్లీ పరిగణనలోకి తీసుకురావాలి, వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో చక్కని కార్యక్రమం చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిన్న పరిశ్రమలు మూత పడడం అనేది చాలా బాధాకరమైన విషయం. ఈ ప్రభుత్వం పెద్ద పరిశ్రమలను, పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించడానికి యంగ్ అండ్ డైనమిక్ మంత్రివర్యులు వివిధ దేశాలు తిరిగి ఈ రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి ఆహ్వానించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఈ రెండున్నర సంవత్సరాల్లో చూస్తున్నాము. కాబట్టి, ఈ శిథిలమైన సంస్థలను కూడా పునరుద్ధరించడానికి ఏ మేరకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఎస్.సి., ఎస్.టి., లకు సంబంధించిన ఇండస్ట్రియలిస్టులు కూడా ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితి పేపర్లలో కూడా చూశాము. టి.ఎస్.ఐ.పాస్ తీసుకొచ్చిన తరుణంలో టీప్రైడ్ అనే కార్యక్రమం కూడా తీసుకుంటున్నాము. తప్పకుండా పరిశ్రమలను కాపాడుకుందామని గౌరవ మంత్రి గారు కూడా చెప్పారు. అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు ఎన్ని పరిశ్రమలను తెరిపించడానికి ప్రయత్నం చేశారు. గతంలో కరెంట్ కష్టాల వలన ఇబ్బందులు పడిన పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్ అందిస్తున్న తరుణంలో అధికంగా రాయితీలు ఇచ్చి ఖాయిలా పడ్డ పరిశ్రమలను ముందుకు సాగిస్తే బంగారు తెలంగాణ కోసం కన్న కలలు నెరవేరుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కర్ రావు (మిర్యాలగుడ):– అధ్యక్షా, నేను చెప్పబోయే విషయం మంత్రి గారు అర్థం చేసుకోవాలి. 30 సంవత్సరాల క్రిందట నిడమనూరు అనే మండలంలో ఆముదం తీయడానికి శ్రీకృష్ణ కాంప్లెక్స్ అనే ఆయిల్ కంపెనీ కట్టారు. దానికి సీలింగ్ వేయించి తప్పించుకోడానికి 500 ఎకరాలు హైడ్ చేసి సీలింగ్ నుండి తప్పించుకున్నారు. మరల సోమాజిగూడలో జయ గార్డెన్స్ అని గెస్ట్‌హౌస్ కమ్ హౌస్ కమ్ మ్యారేజి హాల్ క్రింద కట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జానారెడ్డి గారి నియోజక వర్గంలో ఈ దుర్గతి పట్టింది. ఆయనకు ఎన్ని సార్లు చెప్పినా దానిని ఏమీ చేయలేకపోయారు. దయచేసి ఆ భూమిని ప్రభుత్వం హ్యాండ్‌ఓవర్ చేసుకుని అమ్మినా ఎకరం రూ.25 లక్షలకు 500 ఎకరాలు హాట్ కేక్‌లాగా అమ్ముడు పోతుంది. గవర్నమెంట్‌కి సిక్ ఇండస్ట్రీకి రివైజ్ చేసే పరిస్థితి లేదు. కనీసం హ్యాండ్‌ఓవర్ చేసుకుంటే ఆ డబ్బు మన ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి కొంత లాభం జరుగుతుంది. అక్కడ మరో పరిశ్రమ పెట్టడానికి ఒకేచోట 5,000 ఎకరాల వరకు భూమి దొరికే అవకాశం ఉంది. ఈ విధంగా ఆలోచిస్తే సోమాజిగుడలో ఉన్న భూమి కూడా ప్రభుత్వానికే చెందే అవకాశం ఉంటుంది. కాబట్టి, తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి :– అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన సోలార్ ప్రాజెక్ట్ ద్వారా యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కొన్ని యూనిట్స్ పెట్టుకోవడం జరిగింది. ఆ సోలార్ పాలసీని తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు. తెలంగాణ యువకులు బ్యాంకు లోను తీసుకొని ఇతరత్రా యూనిట్‌లు పెట్టుకున్నారు. అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. నాలుగు పరిశ్రమల్లో యూనిట్స్ పెట్టుకుని బయట వేరే వాళ్లకు అమ్ముకుంటామని అంటే ట్రాన్స్‌మిషన్‌కి కూడా పర్మిషన్ ఇవ్వని పరిస్థితి ఉంది. ఏ రకంగా తెలంగాణలో పరిశ్రముల అభివృద్ధిలో గాని, పవర్ అభివృద్ధి కాని, యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను తెలంగాణ బిడ్డలను ప్రోత్సహిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సోలార్ యూనిట్స్ పెట్టినవారితో ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తే వారి బాధ మీకు అర్థమవుతుంది. మిమ్మల్ని కొంత మంది కలిశారు. మీరు కొంత సహకారం కూడా ఇచ్చారు. చాలా మందికి సింగిల్ రాయితీ కూడా రావడం లేదు. సోలార్ ఇండస్ట్రీలకు గాని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు గాని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని గ్రానైట్ టైల్స్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీకి సంబంధించి 200 యూనిట్లలో దాదాపు 100 యూనిట్లు మూత పడే పరిస్థితుల్లో ఉన్నాయి. 400 స్లాబ్ ఇండస్ట్రీస్‌లో 200 ఇండస్ట్రీలు మూత పడి 150 ఎన్.పి.ఏ.కు కూడా ప్రకటించడానికి బ్యాంకులు సన్నద్ధమయ్యాయి. గౌరవ మంత్రి గారు గ్రానైట్ ఇండస్ట్రీని కాపాడడానికి

పాత పద్ధతిలో రాయల్టీని కూడా 40శాతానికి పునరుద్ధరించారు. 30శాతం లోకల్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద ప్రభుత్వం ఛార్జ్ చేస్తోంది. లోకల్ డెవలప్ మెంట్ ఫండ్‌ని రాజస్తాన్‌లో లాగా 5 నుండి 10 శాతానికి కన్సిడర్ చేయడానికి వీలుంటుందా అని వాళ్లు ఇంకొక వెసులుబాటును మంత్రి గారిని అడుగుతున్నారు. గ్రానైట్ ఇండస్ట్రీలకు మరియు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు వెసులుబాటు ఉంటే కన్సిడర్ చేయమని కోరుతున్నాను.

రెండవది మా ఖమ్మం నడిబొడ్డున దాదాపు 106 ఎకరాల్లో 30 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఒక్కొక్కరి వద్ద 2 లేక 3 ఎకరాల భూమి ఉండి ఇండస్ట్రీలను నడపలేని పరిస్థితుల్లో ఉన్నారు. అవి సిక్ అయ్యాయి. కొన్ని కొంత మంది చేతులు కూడా మారాయి. ఆ విషయపై గతంలో మంత్రి గారు ఎంక్వైరీ చేయమన్నారు. మా వద్ద దాదాపు 50 నుండి 60 ఎకరాల భూమి ఉంది. కొత్త పరిశ్రమల స్థాపన కోసం ఆ భూములను ఉపయోగించుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

**11.10 ఉ.** శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక):- అధ్యక్షా, సిద్ధిపేట జిల్లాలో కార్నకల్ ప్రాంతంలో గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో వందలాది ఎకరాల భూమిని మినీ సెజ్ క్రింద ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం టేకోవర్ చేసింది. నేటి వరకు ఎన్ని పరిశ్రమలను స్థాపించారు? అవి ఇప్పుడు ఏ పొజిషన్‌లో ఉన్నాయి? అనే విషయాలను తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఎమ్.ఎల్.ఆర్. కార్ల కంపెనీని ఏర్పాటు చేస్తారని, భూమి ఇచ్చిన రైతుకు ఇంటికొక కారు ఇస్తారని భూములు తీసుకున్నారు, ఇప్పటి వరకూ కూడా ఒక్క పరిశ్రమను నెలకొల్పలేదు. ఆ భూములన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారస్థుల చేతిలోనికి వెళ్లిపోయాయని తెలియజేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా కొనసాగిన వ్యక్తికి బినామీ పేరుపై భూములు ఉన్నట్టు సమాచారం ఉంది. కనుక ప్రభుత్వం ఈ విషయమై పిన్ టు పిన్ సర్వే చేసి, ఏ పరిశ్రమ నిమిత్తము ఆ భూమిని తీసుకున్నారని, భూమిని తీసుకోవడానికి గల నియమ, నిబంధనలు, భూమిని ఇచ్చిన తరువాత ఆరు మాసాల్లో పరిశ్రమ నిర్మాణం చేపట్టకుంటే స్థలాన్ని వెనక్కి తీసుకోవాలని చట్టం ఉంది, కాని భూమి వారి వద్ద ఉండి ఎనిమిది సంవత్సరాలు గడిచింది. కనుక ఈ విషయమై యాక్షన్ తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య :- అధ్యక్షా, ఖమ్మం గ్రానైట్ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా చాలా మందికి ఉపాధిని కల్పిస్తోంది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఈ మూడు ప్రాంతాలకు ఇది ఒక హబ్‌గా ఉంది. కనుక గ్రానైట్ హబ్‌గా ఖమ్మం జిల్లాను చేయాలని కోరుతున్నాను. గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించి పావలా వడ్డీ, సబ్సిడీ కానీ, పవర్ సబ్సిడీ వారికి ఖమ్మంలో బాకీ ఉన్నారని తెలియజేస్తున్నాను. కనుక దానిని రిలీవ్ చేస్తూ ప్రయారిటీ వైజ్‌గా ఆ గ్రానైట్‌కు సంబంధించిన వారికి రిలీజ్ చేసి ఆ పరిశ్రమను కాపాడాలని, ఖమ్మం జిల్లాను ఒక హబ్‌గా తయారు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, అక్కడ 400పైగా పరిశ్రమలు ఉన్నాయని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల రూపాయలకు పైగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం విధించిన ప్రకారం సబ్సిడీలు రావాలని, ఈ విషయాలపై చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):- అధ్యక్షా, భారతదేశంలోనే మల్టీ కలర్ గ్రానైట్ అంటే పేరు గాంచిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. కరీంనగర్‌లో గల గ్రానైట్ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా, 60 నుంచి 70వేల మందికి ఉపాధి దొరుకుతుందని తెలియజేస్తున్నాను. కాని గ్రానైట్ రాయిని కట్ చేసినప్పుడు వచ్చే క్రష్‌ను గతంలో ఆరుబయట వేసేవారు, దీనివల్ల కాలుష్య సమస్యలు వస్తున్నాయని, ఆ పరిసర ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసుకున్నారని తెలియజేస్తున్నాను. కనుక ప్రభుత్వ భూమి ఉన్న వద్ద ఈ క్రష్‌ని వేసేందుకు గుంతను తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దాస్యం వినయభాస్కర్ (వరంగల్-వెస్ట్):- అధ్యక్షా, గత ప్రభుత్వాలు ఇండస్ట్రీస్ పాలసీ క్రింద అనేక మందికి స్థలాలు కేటాయించారని తెలియజేస్తున్నాను. కాని కేటాయించిన స్థలాల్లో ఇండస్ట్రీస్ నెలకొల్పకపోవడం బాధాకరమైన విషయం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్య మంత్రిగారు, గౌరవ ఐటి శాఖామాత్యులు అనేక రాయితీలను తీసుకువచ్చి హైదరాబాద్ ప్రాంతంలోనే కాకుండా, ఇతర జిల్లాల్లో ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మైక్రో, మీడియమ్, స్మాల్, సిక్ ఇండస్ట్రీస్‌ల పునరుద్ధరణతోపాటు, కొంతమంది కొత్త ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉత్సాహంతో, ఉల్లాసంతో కొన్ని పరిశ్రమలను మొదలుపెట్టారు. వరంగల్ ప్రాంతంలో కొన్ని కన్జ్యూమర్ ప్రొడక్ట్‌లను తయారు చేస్తున్నారు. కాని లోకల్ మార్కెటింగ్ వారితో టైఅప్ కాలేదు, కనుక లోకల్ మార్కెటింగ్ వారితో టైఅప్ చేసే విధంగా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా పర్యావరణాన్ని

పరిరక్షించాలని ప్లాస్టిక్ కవర్లను బ్యాన్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వీటికి ప్రత్యామ్నాయంగా పేపర్ ప్రొడక్ట్స్ లేక క్లాత్ ప్రొడక్ట్సను తయారు చేయబోతున్నాము. దీనికి కూడా లోకల్ మార్కెటింగ్ వారితో టైఅప్ చేసే విధంగా లేదా ప్రభుత్వ మార్కెటింగ్‌తో టైఅప్ చేసే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావుఃఅధ్యక్షా, భారతదేశంలో 29 రాష్ట్రాల్లో ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ విధానం ఎక్కడా కూడా లేదని తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన వినూత్నమైన విధానమని తెలియజేస్తున్నాను. దీని ఉద్దేశమేమంటే, పారిశ్రామికంగా ఎదిగిన ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా, సింహభాగంలోని ఉపాధి అవకాశాలను గమనిస్తే, అవి చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల నుంచి దాదాపు 70 నుంచి 75 శాతం వరకు ఉద్యోగాలు వీటి నుంచే వస్తున్నాయని తెలియజేస్తున్నాను. కనుక పెద్ద పరిశ్రమల్ని ఆహ్వానించే క్రమంలో, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో, కొత్త పరిశ్రమలకు అందిస్తున్న రాయితీలను, వీటికి కూడా అందచేసినప్పుడే లాభం జరుగుతుంది, తద్వారా ఉపాదవకాశాలు పెంచగలుగుతామనే ఉద్ధేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇనిషియేట్ తీసుకున్నదని తెలియజేస్తున్నాను. ఈ కాన్సెప్ట్‌ను ఎమ్.ఎస్.ఎమ్.ఇ. మంత్రి గారు కలరాజ్‌మిశ్రా గారికి, విషయాలను వివరించినప్పుడు వారు అభినందించి, ఎమ్.ఎస్.ఎమ్.ఇ. డిపార్ట్‌మెంట్ తరఫు నుంచి మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా తప్పకుండా సహకరిస్తామని ఆయన తెలిపారు. పెద్ద పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు, పెద్ద ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, పలుకుబడితో గాని, ఏదో ఒక రకంగా కొంత సపోర్ట్‌గా నిలబడగలిగే అవకాశాలు ఉంటాయి. కాని చిన్న పరిశ్రమలకు మాత్రం వెనువెంటనే ఇన్‌స్టాల్‌మెంట్స్ రెండు, మూడు నెలల్లో కట్టని పక్షంలో ఎమ్.పి. వేయడం జరుగుతుంది, కనుక ఎస్.ఎల్.బి.సి. కమిటీ ఇచ్చిన నివేదికను, వివరాలను తీసుకుని ఆర్.బి.ఐ. గవర్నర్ రఘురాజ్ రామ్ గారు ఉన్నప్పుడు విధానాలను మార్చుకొని బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయనను కలిసి అడిగానని తెలియజేస్తున్నాను. ఆ క్రమంలోనే ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌ను ఎస్.ఎఫ్.సి. (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) పద్ధతిలో, దీనిని కూడా ఎన్.బి.ఎఫ్.సి.(నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్) గా ఏర్పాటు చేసి, దీనికి సంబంధించి ఒక సి.ఈ.ఓ.గారిని నియమించి, వందకోట్ల రూపాయల మూల నిధిని కూడా ఏర్పాటు చేయబోతున్నాము. ఈ వంద కోట్ల రూపాయల మూల నిధిలో 50 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నాము. వారు సహకరిస్తామని మాట ఇచ్చారని తెలియజేస్తున్నాను. మిగిలినది మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే విధంగా ఆలోచిస్తున్నాము. ఒక ఇండస్ట్రీని సిక్ యూనిట్ అని గుర్తించాలంటే, వాటికి టెక్నో ఎకనామిక్ స్టడీని చేపట్టాలి. అంటే, పరిశ్రమ ఇన్‌స్టాల్‌మెంట్స్‌ను కట్టేందుకు, బ్యాంకు రెండు నెలల గడువు ఇస్తే మరల ఈ కంపెనీలను కొనసాగించవచ్చా అనే విధానంపై స్టడీ చేయాలి. ఈ విధానాన్ని చేయకుండానే బ్యాంకులు సర్ఫేసీ యాక్ట్‌ను ఇన్‌వోక్ చేయడం వల్ల కంపెనీలు మూతపడుతున్నాయి. కనుక ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ద్వారా టెక్నో ఎకనామిక్ వయబులిటీస్‌ని స్టడీ చేయడానికి సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు రూ. 50 వేలు గ్రాంట్ క్రింద ఇవ్వాలనేది ఒక ఆలోచన అని తెలియజేస్తున్నాను. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకి రూ.5 లక్షలు, మూడు శాతం వడ్డీపై, అంటే పావుల వడ్డీ కంటే తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం కలిగించాలని అనుకుంటున్నామని తెలియజేస్తున్నాను. వర్కింగ్ క్యాపిటల్‌కి సంబంధించి కాని, మార్కెటింగ్, కో–బ్రాండింగ్, మార్కెట్ టైఅప్‌ల గురించి కొంతమంది సభ్యులు అడిగారు. వీటన్నిటినీ ఈ విధానం ద్వారా తీసుకు రావాలన్నదే మా ఆలోచన అని తెలియజేస్తున్నాను. మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా, కొత్త టి.ఎస్.ఐ.పాస్. విధానాన్ని తీసుకురావడమే కాకుండా, ఖాయిలా పడుతున్న పరిశ్రమలకు కూడా అండగా ఉండాలన్న ఉద్దేశంతో తీసుకువచ్చిన మంచి కార్యక్రమమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సాధ్యమైనంత త్వరగా ఈ విధానాన్ని తీసుకు వస్తామని తెలియజేస్తున్నాను.

**11.20 ఉ.** గౌరవనీయులు భాస్కర్‌రావు గారు మాట్లాడుతూ, నిడమనూరులో శ్రీకృష్ణ అనే సంస్థకి సంబంధించి అడిగారు. ఈ సంస్థ గతంలో టి.ఎస్.ఐ.ఐ.సి. ద్వారా, ఏపి.ఐ.ఐ.సి. ద్వారా అలాట్ చేసింది కాదు. అయినప్పటికి కూడా పూర్తి వివరాలు సేకరించి వారి నుంచి ఒక లెటర్ కూడా తీసుకొని తప్పకుండా దీని మీద అధ్యయనం చేసి తిరిగి స్వాధీనం చేసుకోవాల్సివస్తే ముమ్మాటికి స్వాధీనం చేసుకుంటామని ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ సంస్థ కూడా లిఖితపూర్వకంగా లెటర్‌ను ఇవ్వాల్సిందిగా వారిని కోరుతున్నాను.

గౌరవనీయులు అజయ్ గారు, సండ్ర వెంకట వీరయ్య గారు, కమలాకర్‌గారు, గ్రానైట్ గురించి మాట్లాడారు. ఖమ్మం జిల్లాను గ్రానైట్ హబ్‌గా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఖమ్మం, కరీంనగర్,

వరంగల్ వంటి జిల్లాలల్లో ఎక్కడైతే ఈ గ్రానైట్ యూనిట్లుగా ఉన్నాయో ఆ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గ్రానైట్ విషయంలో ఇప్పటికే డి.ఎమ్.ఎఫ్. ఫండ్ ఏదైతే ఉన్నదో దాన్ని మనం వారి విజ్ఞప్తి మేరకు ఈ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది మీరు సహకరించండి అంటే దాన్ని తగ్గించి వారికి కొంత వెసులు బాటును కల్పించాము. గతంలో 40 శాతం రాయితీ ఏదైతే ఇచ్చారో దానిని కూడా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నాము. గ్రానైట్ అంటే ముఖ్యంగా అందులో క్వారీయింగ్ చేయడం మాత్రమే కాదు ఫ్యాబ్రికేషన్ ఇతర రకరకాల యూనిట్లు కూడా అందులో ఉన్నాయి. దానికి సంబంధించి కూడా రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా వారికి అండగా ఉంటుంది. ఎందుకంటే ఇది ఉపాధి కల్పించగలిగే రంగం, సహజవనరులు ఉంటాయి. ప్రభుత్వానికి రావలసిన రాబడి విషయంలో తప్పకుండా స్పెషల్ రిబేట్ ఇచ్చి ఆ సంస్థలను ప్రోత్సహిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. డి.ఎమ్.ఎఫ్. 33 శాతం ఉంటే వారి విజ్ఞప్తి మేరకు మనం 10 శాతానికి తగ్గిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. సభ్యులు అజయ్ గారు అడిగారు. ఖమ్మంలో చాలా చోట్ల పరిశ్రమలు పెట్టడానికి ఏవైతే స్థలాలు ఇచ్చామో అటువంటి చోట పరిశ్రమలు పెట్టక చివరికి రియల్ఎస్టేట్ రంగంగా మారిపోయిన పరిస్థితి ఉన్నదన్నారు. దాని మీద కొంత మంది తిష్టవేసుకొని కూర్చున్నారన్నారు. మొత్తం 106 ఎకరాలు ఖమ్మం పట్టణంలో గతంలో ఐ.ఐ.సి. ద్వారా ఇచ్చిన మాట వాస్తవం. పూర్తి స్థాయి సర్వేకూడా చేశాము. ఏ యూనిట్లల్లో అయితే సంస్థలు ప్రారంభం కాలేదో ఖచ్చితంగా దాన్ని వెనక్కి తీసుకుంటామని సభకు, ప్రజలకు నేను మాట ఇస్తున్నాను.

గౌరవ పెద్దలు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, సోలార్ పాలసీ గురించి అడిగారు. సోలార్‌పాలసీ విషయంలో నేను రెండు విషయాలు వారికి చెప్పాలి. 10 శాతం విధిగా మన ఎనర్జీ రిక్వైర్‌మెంట్ సోలార్ నుంచే రావాలి. మనం ఆ 10 శాతానికి మించి ఇప్పటికే 15 శాతానికి పైగా విద్యుత్‌ను తీసుకుంటున్నాము. మీరు ప్రస్తావించింది సోలార్ యూనిట్ గురించి, ఎవరైతే సోలార్ యూనిట్లు నెలకొల్పారో,ప్యానల్స్ నెలకొల్పారోవారికి రాయితీలు అందడం లేదు, వారు ఆ యూనిట్‌లను మూసుకునే పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. గతంలో కొంత మందికి సహాయం చేశాము. మిగతా వారిని కూడా మీరు అన్నట్లుగా సమావేశానికి పిలిచి వారికి కూడా తప్పకుండా సహాయం చేస్తాము. ఏ రాయితీలు అయితే వారికి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాలో అవి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. గౌరవనీయులు రామలింగారెడ్డిగారు కాల్లకల్లి, తూప్రాన్‌లో పరిశ్రమలు ఉన్నాయని అక్కడ చాలా మందికి లాండ్ ఇచ్చారు. అందులో ఎంత మంది పరిశ్రమలు పెట్టారని అడిగారు., తెలంగాణ వచ్చిన తర్వాత ఎక్కడెక్కడైతే పరిశ్రమలు పెట్టడానికి స్థలాలు ఇచ్చామో వారు పరిశ్రమలు పెట్టకుండా ఉంటే ఆ స్థలాలన్నీంటిని వెనక్కు తీసుకుంటున్నాము. ఎమ్.ఎల్.ఆర్. అనే కంపెనీ వారికి గతంలో 225 ఎకరాలు ఇచ్చారు. మేము వచ్చిన తర్వాత రివ్యూ చేసి వీరికి ఇంత స్థలం అవసరం లేదు. మీకు అదనంగా ఇంత స్థలమా అని చెప్పి వారితో చర్చించి 125 ఎకరాలు వాపస్ తీసుకోవడం జరిగింది. మిగతా 100 ఎకరాల్లో కూడా వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఇది కూడా మీరు రాబోయో రెండు ఏళ్లల్లో ఆపరేషనలైజ్ చేయకపోతే దీన్ని కూడా వెనక్కు తీసుకుంటామని చెప్పాము. ప్రస్తుతం 25 ఎకరాల్లోరెండు యూనిట్లలో మ్యానుఫ్యాక్చరింగ్ మొదలయ్యింది. మిగతా లాండ్‌ను వాళ్లు సద్వినియోగం చేసుకోకపోతే దాన్ని కూడా వెనక్కు తీసుకుంటామని నేను తెలియజేస్తున్నాను. తూప్రాన్‌లో హిందూజా ఫౌండ్రీస్‌లో 60 ఎకరాలు ఖాళీగా ఉంటే ఆ ల్యాండ్‌ను కూడా వెనక్కు తీసుకున్నాము. గత ప్రభుత్వాలు భూదందాలకు పాల్పడినా , ధారాదత్తం చేసిన ఆ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఎలాంటి మెహమాటాలకు పోకుండా కేవలం ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎవరైతే ఆపరైజేషన్ చేయలేదో వారి నుంచి వెనక్కు తీసుకున్నాము. అదే రకంగా గౌరవనీయులు వెంకట్రావు గారు అడిగారు, పాల్వంచ, కొత్తగూడెంలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అసలే మాది 1/70 యాక్ట్‌దానికి సంబంధించి కూడా చెప్పండని అడిగారు. ఎక్కడైతే స్థలాలు ఇవ్వడం జరిగిందో ఇచ్చిన తర్వాత వారు ఆ ప్రదేశాన్ని ఉపయోగించడం లేదో వాటన్నింటి విషయంలో ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుంది. గౌరవ సభ్యులు తమతమ నియోజక వర్గాల్లో ఫలాన చోట స్థలాలు ఉన్నాయి, కానీ ఆపరేషనలైజ్ కాలేదు, కేవలం దాని మీద కొంత మంది తిష్టవేసుకొని కూర్చున్నారని మీరు గనుక సమాచారం ఇచ్చినట్లయితే తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రానైట్ కంపెనీ విషయంలో కమలాకర్‌గారు ఒక ప్రశ్న అడిగారు, క్రషర్ క్రషింగ్ డస్ట్‌ను డంప్ చేయడానికి ల్యాండ్ కావాలని అడిగారు. సబ్సిడీ కానీ, ల్యాండ్ విషయంలో రెండింటి విషయంలో నేను ప్రత్యేకంగా సమాచారాన్ని తీసుకొని మీకు సమాధానం ఇస్తానని చెబుతున్నాను.

## ఓ.ఆర్.ఆర్. పరిధిలోని మురుగు నీటి ఒఆపసదు మరియు త్రాగునీటి సదుపాయాలు

*ప్రశ్న సెం.114 (2182)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakuthpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain (Nampally), Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet), Kausar Moinuddin (Karwan) :- Will the Minister for Information Technology, Municipal Administration & Urban Development be pleased to state:

a) whether it is a fact that the Hyderabad Metro Water Supply and Sewerage Board is providing sewerage and drinking water facilities in areas of Outer Ring Road and surrounding Municipalities of Greater Hyderabad Municipal Corporation;

b) if so, the details of project's estimates, source of funds and Government planning;

c) the budget allocated and released for the works?

MINISTER FOR INFORMATION TECHNOLOGY, MUNICIPAL ADMINSITRATION AND URBAN DEVELOPMENT (SRI K. TARAKA RAMA RAO):-

a) Yes, Sir. Only drinking water is provided by HMWSSB. For surrounding Municipal Circles of GHMC, the water supply improvement project is taken up at a cost of Rs.1900/- crores which is under implementation.

For the villages situated beyond GHMC and within ORR, Government vide G.O.Ms.No.262 MA&UD (C2) Dept., dt. 04.11.2016 have accorded administrative sanction for the project on Annuity model and Tenders have been called by the HMWSSB.

b) Peripheral Project Details:

| | |
|---|---|
| Project estimated cost | - Rs.1900/- crores |
| Source of funds | - HUDCO Rs.1700/- crores |
| State Govt. | - Rs. 200/- crores |

The Project works were taken up and the works are in brisk progress and expected completion time as per agreement is February, 2018. Regarding villages situated beyond GHMC and within ORR, Online tenders are invited on Annuity Mode (EYI payment basis).

c) The project cost is borne with HUDCO loan assistance of Rs.1700/- crores and Rs.200/- crores from Government Budget. The loan is being drawn as per the requirement of expenditure and proportionate amount is being met from the budgetary releases of Government.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! ہمارا جو سوال تھا وہ Outer Ring Road and surrounding municipalities کے اندر water and sewerage کے لئے آپ کتنا بجٹ رکھے ہیں اور اس کو کتنا چالو کر رہے ہیں تو منسٹر صاحب نے سیدھا سیدھا جواب دے دیا کہ sewerage کے لئے نہیں، water supply کے لئے ہم نے اس کا 1900 کروڑ کا بجٹ رکھا ہے۔ ہم اس کا welcome کرتے ہیں اس لئے کہ پانی پلانا اور پانی پلایا کرنا ایک ثواب کا کام ہے اور ہر انسان کے لئے ضروری ہے چاہے وہ GHMC میں ہو یا surrounding municipalities میں ہو یا پنچایت میں ہو یا کہیں بھی ہو۔ جب حکومت مشن بھگیرتا کے ذریعہ ہر گھر کو پانی دینے کا منصوبہ رکھتی ہے ہر گھر کو نل کے ذریعہ پانی دینے کی ایک بہت اچھی اسکیم نکالی ہے تو میں آپ کے ذریعہ منسٹر صاحب کو یہ کہنا چاہتا ہوں کہ surrounding municipalities کے اندر آپ HMWS&SB کے ذریعہ جو کام کروانا چاہ رہے ہیں یہ کام کیا مشن بھگیرتا کے تحت کر سکتے؟ اس کے لئے بھی آپ کو سوچنا چاہئے۔ چونکہ HMWS&SB کو GHMC میں ہی اتنا زیادہ بوجھ ہے کیونکہ بلدیہ میں آج بھی کئی علاقوں میں pollution ہے۔ آپ 1900 کروڑ surrounding municipalities کے لئے خرچ کر رہے ہیں تو کیا وجہ amount آپ نے حیدرآباد کے لئے بھی رکھا؟ ہماری آپ سے درخواست ہے کیونکہ حیدرآباد میں بھی آج پانی کی بڑی تکلیف ہو رہی ہے۔ خاص طور پر نظام کے زمانے کے lines آج تک موجود ہیں۔ شہر حیدرآباد میں کافی پرانا علاقہ ہے پرانے شہر کے علاوہ جہاں جہاں بھی پرانے علاقے ہیں وہاں پر آئے دن pollution کی شکایتیں آ رہی ہیں۔ ایسے حالات میں میں آپ کے ذریعہ حکومت سے خواہش کرتا ہوں کہ جب آپ surrounding municipalities کا کام کر رہے ہیں اسی کے ساتھ ساتھ اگر آپ GHMC کو بھی اس میں شامل کر لیں گے تو بہت اچھا ہوگا ایسا کرنے سے یہاں کے عوام کو بھی بہت زیادہ سہولت ہوگی۔ حیدرآباد میں آج تو main problem ہمارے دیکھنے میں آ رہا ہے کہ کئی زمانے سے ہم نے trunk line کا کام نہیں کیا۔ کئی old trunk lines پرانے ہو چکے ہیں choke ہو گئے ہیں۔ تقریباً 20 فٹ گہرے ہونے کی وجہ سے ان کو صاف نہیں کر سکتے۔ ایک زمانے سے صاف نہ کرنے کی وجہ سے trunk lines پورے مکمل نہیں ہوتے۔ تو اسی کی وجہ سے آج maximum pollution آ رہا ہے۔ کئی جگہ trunk lines نہ ہونے کی وجہ سے storm water drains میں ملا رہے ہیں۔ اسی کی وجہ سے بھی pollution آ رہا ہے تو میں آپ کے ذریعہ حکومت سے یہ سوال کرنا چاہتا ہوں کہ آپ حیدرآباد کے بارے میں بھی سوچئے۔ یہاں پر بھی pollution بہت زیادہ ہے۔ کافی لوگ بیمار ہو رہے ہیں۔ اس کو بھی دیکھئے۔ ایک اور بات، میں آپ کے ذریعہ منسٹر صاحب کو ایک اہم چیز کہنا چاہتا ہوں ۔ ہم حیدرآباد میں پیدا ہو کر بڑے ہوئے۔ ہم کو کوئی پوچھتا تھا کہ آپ حیدرآباد میں کیا چیز اچھی لگتے ہیں؟ تو ہم بولتے تھے کہ ہم گنڈی پیٹ کا پانی پیتے ہیں۔ ہماری پہچان ہی یہی ہے کہ ہم گنڈی پیٹ کا پانی پیتے۔ آج بارش ہونے کے بعد اور گنڈی پیٹ بھر جانے کے بعد آپ ہمیں نہ گنڈی پیٹ کا پانی پلا رہے ہیں نہ عثمان ساگر کا پانی پلا رہے ہیں۔ ہم کو صرف اتنا پانی دے رہے ہیں۔ ہم میں وہ جان آنی چاہئے۔ آپ کیوں ہمیں وہ پانی نہیں پلا رہے ہیں؟ ایک اور چیز ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب نے آپ کو پرسوں ایک suggestion

دیا تھا۔ آپ کرشنا کا پانی لے کر آ رہے ہیں۔ بہت خوشی کی بات ہے۔ کرشنا مرحلہ چہارم آپ اس کا پانی گنڈی پیٹ اور حمایت ساگر میں ڈال دیں گے اور اس سے پانی آئے گا تو بہتر رہے گا، اچھے سے فلٹر ہوگا۔ آپ یہ پانی ضرور عثمان ساگر اور حمایت ساگر سے دیجئے۔ اور ہمارے پاس شہر کے لئے sources باجرہ اور سنگور تھے۔ آج وہ دو sources بھی بند کر دئے گئے ہیں۔ تو میں آپ سے یہی خواہش کر رہا ہوں کہ surrounding areas میں بھی ... صاحب! میری آپ کے ذریعہ منسٹر صاحب سے چھوٹی سی درخواست ہے کہ آپ مہربانی کر کے شہر حیدرآباد سے pollution کو ختم کر دیجئے۔ آج pollution کی وجہ سے لوگ بہت پریشان ہیں۔ کچھ بجٹ آپ ہمارے علاقہ میں بھی یعنی Divison-I, Division-II, Division-III اور Division-IV کے اندر بھی دے کر ہمارے trunk lines بھی درست کر دیں گے، اور جہاں پانی کی لائن نہیں ہے وہاں نئی لائن ڈال دیں گے تو میں سمجھوں گا کہ یہ حکومت کی ایک بڑی کامیابی ہوگی۔ تو ہم ہماری پارٹی کی طرف سے ایک مطالبہ کرتے ہیں کہ آپ شہر حیدرآباد کو pollution-free کر دیجئے اور pending reservoirs کو بھی complete کیجئے صاحب۔ شکریہ۔

**11.30 ఉ.** శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్): ధన్యవాదాలు అధ్యక్షా ప్రిఫర్ చేసిన ఏరియాల్లో సుమారు రూ.19 కోట్లతో చేపట్టిన రిజర్వాయర్ పనులు ఏవైతే ఉన్నాయో చాలా తొందరగా పూర్తవుతున్నాయి. సరైన సమయంలో ఈ పనులు త్వరగా పూర్తవుతాయన్న నమ్మకం ప్రజల్లో, మాలో స్పష్టంగా కనబడుతోంది. పైప్‌లైన్ విస్తరణ పనుల్లో భాగంగా ముందుగా పైప్‌లైన్‌లు ఎక్కడైతే లేవో అక్కడ వేస్తే వారం పది రోజుల్లో అయిపోతాయి. దాని తరువాత పొల్యూషన్ ఉన్న ఏరియాలో చేస్తామన్నారు. దాని తరువాత పి.వి.సి. పాత పైప్ లైన్లను ఛేంజ్ చేస్తామన్నారు. ఈ విషయంలో జి.హెచ్.ఎమ్.సి., హెచ్.ఎమ్.డి.ఎ.ల మధ్య కో ఆర్డినేషన్ లేక ఆ పని పెండింగ్‌లో పడింది. ఈ పైప్ లైన్‌లు లే చేయగానే వెంటనే దాని పైన ప్యాచ్ వర్క్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఔటర్ రింగు రోడ్డులో ఉన్న గ్రామాల్లో నిజాంపేట, బాచుపల్లి, మల్లంపేట గాని మౌరంపేట గ్రామాలన్నింటిలో ఈ స్కీమ్ లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. జి.ఓ. నంబరు 262 ద్వారా మనం టెండర్లు పిలిచాము. ఇప్పటివరకు ఆ గ్రామాలన్నీ కూడా ఆర్.డబ్ల్యు.ఎస్.లో ఉండేవి. ఆర్.డబ్ల్యు.ఎస్. వారిని పిలిచి మేము ఏదన్నా పని చేయమంటే ఆల్‌రెడీ మేము హెచ్.ఎమ్.డి.ఎ.కి పనిని హేండోవర్ చేశాము రిపేర్ వర్క్స్, బిల్ రీడింగ్, ట్యాంకర్ల సప్లై గాని ఏదన్నా ఎమర్జెన్సీ వర్క్ ఉంటే హెచ్.ఎమ్.డి.ఎ. వారిని అడగమంటున్నారు. వారు కేవలం పైపుల విస్తరణ, కొత్తగా సప్లై చేసే వాటి గురించే చెబుతున్నారు. మంత్రి గారు దానికి ఆదేశాలు జారీ చేసి మెయిన్‌టెనెన్స్ ఎవరు తీసుకోవాలో సూచించాలి. గ్రామాలను విస్తరిస్తున్నా గ్రామాలకు సంబంధించి హెచ్.ఎమ్.డి.ఎ. కార్యాలయానికి వెళ్ల లేకపోతున్నాము. గ్రామాలు కూడా పట్టణీకరణ అవుతున్నాయి. నిజాంపేట ఇతరత్రా పెద్ద పెద్ద కాలనీలు అవుతున్నాయి.

నిజాంపేటలో డి.సి.డబ్ల్యు. డిపాజిట్ కంట్రిబ్యూషన్ వర్క్స్ క్రింద పనులు జరుగుతున్నాయి. రెండు సంవత్సరాల నుంచి ఎప్పుడవుతుందో తెలీక మెయిన్‌టెనెన్స్ చాలా అవుతున్నందున సంవత్సరానికి లక్ష రూపాయలు దీనికే కడుతున్నారు. నిజాంపేటలో, బాచుపల్లిలోని ప్రజలు మేమే సెల్ఫ్ డిపాజిట్ క్రింద కట్టుకుంటామని వారే స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కార్యాలయాలు లేక, ఎవరిని కలవాలో తెలీక కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పరిసర ప్రాంతాల్లో కుత్బుల్లాపూర్‌లో, కూకట్‌పల్లిలో సర్కిల్ కార్యాలయాలున్నాయి, ఎవరి డివిజన్‌లు వారికున్నాయి. పూర్తిగా అధికారులను నియమించి ప్రాజెక్టుల గురించి మెయిన్‌టెనెన్స్ గురించి ఆలోచించాలని కోరుతున్నాను. నిజాంపేట, బాచుపల్లి, కొంపల్లి ఇలాంటి ప్రాంతాల్లో పైపుల విస్తరణ కార్యక్రమం నడుస్తోంది. వీకర్ సెక్షన్ కాలనీల్లో వాటర్ కనెక్షన్లు లేవు. బీద వారు సొంతంగా వాటర్ కనెక్షన్లను పెట్టుకోలేరు కాబట్టి అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటర్ కనెక్షన్లను పెట్టిస్తే వారికి కూడా వాటర్ దొరికే పరిస్థితి వస్తుంది.

నాకు మున్సిపల్, మండలం రెండూ ఉన్నాయి. మున్సిపల్లో వాటర్ టక టక వచ్చేస్తోంది, మండలంలో గ్రామంలో మాత్రం లేట్ అవుతోంది. మండలాల్లో, గ్రామాల్లో టౌన్‌షిప్‌లు వచ్చి, కొత్త అపార్ట్‌మెంట్లు కట్టుకున్న వారు వాటర్ కనెక్షన్ల కోసం స్వంతంగా డిపాజిట్ చేసుకోవడానికి రెడీగా ఉన్నారు. గ్రామాల్లో మా నియోజక వర్గం, మేడ్చల్ నియోజక వర్గంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రింగ్ రోడ్డులో ఉన్న గ్రామాలన్నింటిలో హడ్కో లైన్స్ షేరింగ్స్ ఏమన్నా ఉంటే ఆ గ్రామాల్లో కూడా పైప్ లైన్లను విస్తరింప చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (ఖైరతాబాద్):– సీవరేజ్ గాని, వాటర్ సిస్టంలో గాని గత నిజాం ప్రభుత్వ హయాంలో ఉన్న పైపులైన్‌ల తోనే న్యూ సిటీలో వాటర్ పైప్‌లైన్ కనెక్షన్లు ఉన్నాయి. సీవరేజ్ వాటర్

పైప్‌లైన్ క్రింద ఉంటే దానిపైన సీవరేజ్ పైప్‌లైన్ ఉంటుంది. ఆ పైపులన్నీ తుప్పు పట్టి కన్నాలు పడి దాంట్లో నుంచి పెళుతున్న కలుషిత నీరును ప్రజలు చాలా చోట్ల త్రాగుతున్నారు. గతంలో హైదరాబాద్‌ను 6 జోన్లుగా విభజించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జె.ఎన్.ఆర్. క్రింద 1, 2 జోన్లకు డబ్బులు వచ్చాయి. 3,4,5,6 జోన్లకు డబ్బులు ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్టు పేరు కూడా తీసేసి దానికి వేరే పేరు పెట్టి దాని క్రింద డబ్బులు రావడానికి మనమే ఏదన్నా ప్రయత్నం చేయాలి. ఈ సీవరేజ్‌సిస్టమ్, ఏదైతే 1,800 ఎమ్.ఎమ్. డయాతో సిటీమొత్తంలో ఉన్న కెపాసిటీని డిజైన్ చేసి చేయాల్సిన సీవరేజ్ మీద ప్రత్యేక శ్రద్ధ మనం ఏదన్నా తీసుకుంటున్నామా అని అడుగుతున్నాను. గత 8 సంవత్సరాల క్రితము లిబర్టీ దగ్గర నుంచి మూసీ నదికి తీసుకుపోవాల్సిన 1,800 ఎమ్.ఎమ్. డయా అండర్‌గ్రౌండ్ మైక్రో టన్నెల్ ఇప్పటి వరకు కూడా కంప్లీట్ కాలేదు. వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి గారున్నప్పుడు కిషన్ రెడ్డి గారు రూ.85 కోట్లు శాంక్షన్ చేయించి ఆ పని అప్పుడు మొదలు పెడితే ఇప్పుడు ఇన్ని సంవత్సరాలు గడిచినా ఆ పని మాత్రం పూర్తి కాలేదు. 1,800 ఎమ్.ఎమ్. డయా మైక్రో టన్నెల్ కంప్లీట్ అయితే మొత్తం హిమాయత్ నగర్ ఆ చుట్టుప్రక్కల ఉన్న అన్ని బస్తీలకు సీవరేజ్ పోవడానికి అవకాశం ఉంటుంది. అది ఎందుకు జరగడం లేదో దాని మీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. అదే విధంగా కృష్ణా 3rd ఫేజ్ ఏదైతే తీసుకు వచ్చామో అక్కడ నుంచి ప్రశాసన్ నగర్‌కు వచ్చిన వాటర్‌ను సరైన పద్ధతిలో 24 గంటలు మనం వాడుకోవడం లేదు. 35 శాతం నీటినే కృష్ణా 3rd ఫేజ్ నుంచి వాడుకుంటున్నాము. కారణం పాత రిజర్వాయర్లే ఉన్నాయి, తప్ప కొత్త రిజర్వాయర్లు ఇప్పటికీ లేవు. ప్రశాసన్ నగర్ నుంచి జిడ్జిఖాన క్యాన్సర్ హాస్పటల్‌కు రావాల్సిన వాటర్ ఏదైతే ఉందో దాన్ని పంపింగ్ చేస్తుంటే ప్రతి నెల రూ.20 నుంచి రూ.25 లక్షలు ఖర్చవుతోంది. నేను ఎమ్.ఎల్.ఏ. అయిన తరువాత వెంటనే దాన్ని కనిపెట్టి అక్కడి నుంచి జిడ్జిఖానాకు గ్రావిటీ లైన్ 980 ఎమ్.ఎమ్. డయా లైన్ పైపు గనుక వేస్తే కనీసం రూ.27 లక్షలు ప్రతి నెలా మనం పొదుపు చేయడానికి అవకాశం ఉంటుంది. దానికి రూ. 13 కోట్లు శాంక్షన్ కూడా అయింది. అది తీసుకురావడానికి అన్నీ ఉన్నా ఇంతవరకు పని మొదలు పెట్టలేదు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా దగ్గర కూడా ఒక రిజర్వాయర్ కడితే పవర్ లేకుండా గ్రావిటీతో వాటర్‌ను చుట్టుప్రక్కలున్న బంజారాహిల్స్, పంజాగుట్ట, సోమాజీగూడ ఖైరతాబాద్ మొదలగు 5,6 రిజర్వాయర్లలోకి పంపడానికి అవకాశం ఉంటుందని వారికి సలహా ఇచ్చాను. పంజాగుట్ట ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. కాలనీలో గాని, జిడ్జిఖానా దగ్గర, ఆస్కీ దగ్గర గాని సిటీ మొత్తంలో కూడా రిజర్వాయర్లు కడితే....

(మైక్ కట్ చేయబడింది.)

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! مجھے بولنے کا موقع دیے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ ساتھ ہی ساتھ میں منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ جیسا کہ peripheral areas میں water supply improvement کے لئے 1900 کروڑ کا project ہے جس میں سے 1700 کروڑ Hudco سے لون آ رہا ہے اور 200 کروڑ حکومت اپنے بجٹ سے دے رہی ہے۔ ہم ایک زمانہ سے دیکھتے آ رہے ہیں۔ ہم نے ماضی میں بھی کئی حکومتیں دیکھیں جیسا کہ منسٹر صاحب بخوبی واقف ہیں کہ کام تو ہزاروں کروڑ کا ہمارے پاس ہوتا آ رہا ہے اور ہوتے رہے گا۔ میرا آپ سے مشورہ اور مطالبہ ایک ہی ہے کہ آج آپ دیکھئے کہ پرانے شہر میں سو سال پہلے نظام کے دور میں جو ڈالے گئے water lines تھے، آج تک وہ lines چل رہے ہیں۔ اور آج جو بلند بانگ دعوے کر رہے ہیں کہ ہائی ٹیک سٹی فلاں نے بنایا، جوبلی ہلس فلاں نے develop کیا، دس سال کے اندر سب چیزیں ہاتھ کو آ گئیں۔ تو میری آپ سے گزارش یہ ہے کہ کام کرانا سب کچھ نہیں ہے، کام ایسا کروائیے کہ ہم نہیں، آنے والی صدیوں تک لوگ اس کو یاد رکھیں۔ جیسا کہ ہم پرانے لوگوں کو دیکھئے، نظام سرکار کے جو پرانے کام ہوئے ہیں، آنے والے سو سال کو پیش نظر رکھتے ہوئے کام ہوئے۔ اسی طرح آپ ہمارے لیڈر سالار ملت کو دیکھئے، کئی لوگوں نے پرانے شہر کے ساتھ سوتیلا سلوک کیا، جس کے ساتھ ہم دوستی کیے، وہ بھی سوتیلا سلوک کیے، جس سے ہم لڑے وہ بھی سوتیلا سلوک کیے، لیکن ہم نے لڑ کر پرانے شہر میں جتنے بھی کام کروائے، systematic طریقہ سے یہاں کے Engineers کے ساتھ private Engineers کو بھی لے کر کروائے۔ اس کی زندہ مثال یہ ہے کہ حالیہ بارش کے اندر پورا حیدرآباد پانی میں ڈوب گیا، لیکن پرانا شہر قائم رہا۔ تو میں یہی کہوں گا کہ ہم آنے والے دنوں میں جو بھی بڑے projects لے رہے ہیں، اس کے اندر اس ڈھنگ سے کام کروائیں کہ نہ صرف ضابطہ کی تکمیل کے لئے کام ہو جائے بلکہ systematic طریقہ سے کروائیں۔ میں یہ چیز بھی آپ کے ذریعہ کہنا چاہوں گا کہ core area میں development کے لئے آپ جو water lines ڈال رہے ہیں، ان کو کون سے source سے پانی دیا جا رہا ہے؟ وہاں پر اور core city کو sufficient پانی دینے کے لئے حکومت کیا اقدامات کر رہی ہے؟ عوام کو یہ بھی جاننے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ یہ ایک بہت اچھا کام ہے۔ Peripheral areas میں پانی کا کام اور دیگر کام کرنا چاہئے۔ اور ساتھ ہی ساتھ ہمارے جو مسائل ہیں، ان کے لئے بھی جتنا ہو سکے، زیادہ سے زیادہ فنڈس provide کیجئے۔ شکریہ۔

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, రూ. 1900 కోట్లతో మనం భారీ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. కేంద్రం, హడ్కో ద్వారా రూ. 1700 కోట్లు సహాయం చెయ్యడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు వెచ్చించింది. ఇది మంచి పరిణామం. ఏ ప్రాజెక్టులకైనా శాశ్వత పరిష్కారం ఉండాలి. హైదరాబాద్, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉంది. వాటర్‌పైప్‌లైన్స్, స్టార్మ్‌వాటర్ డ్రైయిన్స్, సివరేజ్ లైన్స్ అన్నీ కలిసిపోవడం వల్ల పొల్యూషన్ తీవ్రంగా ఏర్పడుతుంది. పొల్యూషన్‌ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలి.

అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలి. భోలక్‌పూర్‌లో 14 మంది కలుషిత నీటిని తాగి చనిపోయారు. వాటర్ పైప్‌లైన్స్ మారుస్తున్నారు కాని సమస్య పరిష్కారం కావడం లేదు. వాటర్ పైప్ లైన్స్ అదే రకంగా సివరేజ్ పైప్ లైన్స్ మిక్స్ అవడం వల్ల చాలా చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటర్ పైప్‌లైన్స్, సివరేజ్ లైన్స్ కలుస్తున్నాయి. కాబట్టి ఎస్.టీ.పీలను ఏర్పాటు చెయ్యాలి. కేటీఆర్ గారు, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి వెంకయ్య నాయుడు గారు ఎల్‌బీ స్టేడియంలో మీటింగ్ జరిగినప్పుడు స్పష్టంగా చెప్పారు. సింగపూర్‌లో సివరేజ్‌వాటర్ ప్లాంట్స్‌కి సంబంధించి ట్రీట్‌మెంట్ చేసి మంచినీటికి ఉపయోగిస్తున్నారని చెప్పడం జరిగింది. హుస్సేన్‌సాగర్‌లోకి ఎఫ్లుయెంట్స్ వస్తున్నాయి. మీరు ఎస్.టీ.పీ.లు కట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్‌లో 1213 ఎస్.టీ.పీ.లకు మించి లేవు. ఎక్కడ అవసరమైతే అక్కడ ఎస్.టీ.లు కట్టించాలి. మిక్స్ అయిన సివరేజ్‌వాటర్‌ను, డ్రెయిన్ వాటర్‌ను, వర్షపు నీటిని ట్రీట్‌చెయ్యడానికి ప్లాంట్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా నీళ్ల కలుషితం అవుతున్నాయి. ఈ విషయమై మంత్రి గారు ఆలోచన చెయ్యాలి.

శ్రీ యం. సుధీర్ రెడ్డి :- అధ్యక్షా, రింగ్ రోడ్ లోపల 183 ఆవాస ప్రాంతాలు ఉన్నాయి. అందులో నా నియోజకవర్గానికి సంబంధించి 53 ఆవాస గ్రామాలున్నాయి. తాగునీటికి సంబంధించి జీ.ఓ.ఎం.ఎస్. నెం. 261 ద్వారా సుమారు రూ. 683 కోట్లతో పనులు చేపడతామని నిర్ణయించినప్పటికీ, పనుల ప్రాధాన్యతను గుర్తించకపోవడం వల్ల కొంత ఇబ్బంది జరుగుతుంది. పక్క గ్రామాలకు మంచినీళ్లు ఇస్తున్నాము. హైదరాబాద్‌కి మెట్రో బోర్డు వాటర్ ఇస్తోంది. మధ్యలో ఉన్న గ్రామాలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి తక్షణమే మంచినీటి సరఫరాకు సంబంధించి టెండర్లు పిలిచి ఈ కార్యక్రమాన్ని పూర్తి చెయ్యాలి. మంచినీటి సరఫరా విషయంలో మేడిపల్లి, ఘట్‌కేసర్, కీసరకు సంబంధించి శామీర్‌పేట్‌లో ఒక డివిజన్ ఏర్పాటు చేశారు. అధికారులు పని పూర్తిచెయ్యలేకపోతున్నారు. తక్షణమే మెట్రో బోర్డ్ అధికారులు చొరవ తీసుకొని రింగ్ రోడ్ లోపలున్న గ్రామాలకు నీళ్లు అందించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి :- అధ్యక్షా, రూ. 624 కోట్లతో ఓ.ఆర్.ఆర్.లో ఉన్నటువంటి గ్రామాలకు మెట్రో వాటర్‌ని సప్లై చేస్తామని సివరేజ్ పనులను పక్కకు పెట్టడం జరిగింది. సివరేజ్ పనులు టేకప్ చెయ్యాలని కోరుతున్నాను. మనం మంచినీళ్లు ఇస్తాము, ఆ వాటర్ అంతా సివరేజ్‌గా తయారై మళ్లీ ఆ గ్రామాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. మలక్‌పేట్, ఎల్‌బీనగర్, సంతోష్‌నగర్, మేడ్చల్ ఏరియాలు మొత్తం సివరేజ్ ఉన్నటువంటి ప్రాంతాలు. నా నియోజకవర్గంలో హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌కి సంబంధించి 27 గ్రామ పంచాయతీలున్నాయి. మొత్తం గ్రామాలు కలుషితం అవుతున్నాయి. 8 గ్రామాలలో మంచి నీళ్లు తాగలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఎస్.టీ.పి.ని కుంట్లూరులో ఏర్పాటు చేసినట్లయితే నగర పంచాయతీలకు సంబంధించి అంబర్‌పేట్ బాగుపడుతుందని, ఆ ఎనిమిది గ్రామాలు కలుషితం కాకుండా నీళ్లు ఉండాలని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, జాఫర్ హుస్సేన్ గారు, బలాల గారు, వివేకానంద గారు, లక్ష్మణ్ గారు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు, సుధీర్ రెడ్డి గారు, చింతల రాంచంద్రారెడ్డి గారు మాట్లాడారు. వారు చాలా ప్రశ్నలు అడిగారు. చాలా విలువైన సూచనలు కూడా చేశారు. వారికి ధన్యవాదాలు అధ్యక్షా. గతంలో హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాలలో ముఖ్యంగా శివారు ప్రాంతాలలో చాలా చోట్ల వాటర్‌సప్లై ఇబ్బందికరంగా ఉండేది. వివేక్ గారు చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 10-15 రోజులకొకసారి మంచినీటిని సరఫరా చేసేవారని అన్నారు. ప్రతి పక్షంలో మేమున్నా సరే, ఎండాకాలంలో, హైదరాబాద్‌లో జలమండలి ముందు ఖాళీ కుండలు ప్రదర్శన ఉండేది. నేను సగర్వంగా చెబుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖాళీ కుండల ప్రదర్శనకి అవకాశం లేకుండా, సంతృప్తికర స్థాయిలో వాటర్ సప్లై గణనీయంగా మెరుగుపడిందని చెప్పకతప్పదు. ఇంకా చాలా సమస్యలున్నాయి. అది వాస్తవం. గౌరవసభ్యులు చెప్పింది అంగీకరించవలసిన అవసరం ఉంది. వాటర్‌సప్లై విషయంలో, ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో ఉన్న జనాభాను దృష్టిలో పెట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా, ఓ.ఆర్.ఆర్. లోపల అన్ని గ్రామాలకు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డ్ నీటిని సప్లై చెయ్యాలని, దానికి అనుగుణంగా మా సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాము, దానికి అనుగుణంగా కెపాసిటీని ఇంక్రీస్ చేసుకుంటున్నాము. జాఫర్ హుస్సేన్ గారు అడిగారు.

جعفر حسین صاحب نے کہا کہ اچھی بات ہے کہ peripheral areas کے لئے آپ 1900 کروڑ روپے خرچ کر رہے ہیں
what about core city? Core city کے واسطے کیا کر رہے ہیں بول کر پوچھے۔

కోర్ సిటీ విషయంలో గౌరవ జాఫర్ హుస్సేన్ గారికి, బలాల గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Core city کے بارے میں بھی 502 کروڑ روپے کی ضرورت ہے۔ .This is only for water supply پانچ سو دو کروڑ روپے کی ضرورت ہے، .465 kms کی pipeline بھی ڈالنے کی ضرورت ہے کیونکہ کئی جگہ pipelines پرانے ہیں اور کئی جگہ unserved areas بھی ہیں، تو اس واسطے 500 کروڑ کی ضرورت ہے، اس کو حکومت اور HMWS&SB بالکل لے کر رہے گی۔ اور جہاں تک ہو سکے سرکاری بجٹ سے اور HMWS&SB کے ذریعہ اس کو کرنے کی کوشش بھی کریں گے۔ آپ جانتے بھی ہیں کہ اگر کسی municipality میں چار گاؤں شامل ہو گئے ، یا پھر اس سے پہلے جو MCH تھا، اس میں آس پاس کے بارہ municipalities شامل ہو گئے تو آپ جانتے ہیں کہ development میں بہت سارا فرق ہوتا ہے۔ آپ جانتے ہیں کہ MCH میں underground drainage ہو گیا، peripheral municipalities میں نہیں ہوا تو peripheral municipalities جب اس میں شامل ہو جاتے ہیں تو لوگوں کو پوری طرح سے تسلی دینے کے لئے بھی water supply and sewerage system کو ٹھیک کرنا ہوتا ہے، اس لئے first priority کے طور پر ان کو لیا گیا، اور core city کی جہاں تک بات کی گئی، water supply کے لئے 502 کروڑ کی ضرورت ہے اور sewerage کے لئے بھی ضرورت ہے۔ بلعلہ صاحب نے بات کی کہ ایک سو سال پہلے جو لائنس ڈالی گئیں اور آج تک وہ ٹکتی ہیں، تو آج کی تاریخ میں اور آج کے ماحول میں جب ہم لوگ pipelines ڈالتے ہیں تو کیوں نہیں ٹکتیں، یہ بات آپ نے اٹھائی۔ ضرور اس میں quality inspection کے بارے میں ہو یا overall quality of construction کی جو بات ہے، حکومت پوری طرح سے نگرانی بھی رکھ رہی ہے اور ہوشیار بھی ہے۔ اور جہاں تک core city میں sewerage کی ضرورت ہے، .945 kms کی sewerage pipeline بھی ڈالنا ہے۔ اس کے لئے ہم 1240 کروڑ روپے بھی چاہئے۔ تو کل ملا کر sewerage and water supply کے لئے only in core city, 1240 crores for sewerage and 502 crores for water supply ان دونوں کی ضرورت ہے، اس کی کوشش ابھی چل رہی ہے۔ اس کو بھی ہم لوگ کر کے رہیں گے، یہ میں آپ سے وعدہ کرتا ہوں۔ دوسری بات، گندی پیٹ کے بارے میں آپ نے پوچھا۔ صاحب، ایک بات میں آپ کو یاد دلانا چاہتا ہوں کہ پانی جہاں کا بھی ہو، چاہے وہ کرشنا کا ہو، گوداوری کا ہو، حکومت کا ultimate مقصد یہی ہے کہ شہر حیدرآباد میں اور پوری ریاست میں ہر گھر کو پانی ملے۔ اس واسطے پوری طرح سے مشن بھگی رتھا جو چل رہی ہے، اس کے تحت ہر گھر کو نل کا پانی دینے کی اور خاص کر شہر حیدرآباد اور جہاں بھی Corporations ہیں، 150 litre پانی دینے کی جو کوشش جاری ہے، پوری طرح سے وہ مکمل بھی ہوگا، وہ آپ بھی دیکھیں گے۔ میں آپ سے وعدہ کرتا ہوں کہ ہم حیدرآباد میں آپ کو شکایت کا موقع نہیں دیں گے۔ پانی کہیں سے بھی آئے، آج پرانے شہر میں جو unserved areas ہیں، ان سب کو بھی پانی دیا جائے گا، یہ میں آپ سے وعدہ کرتا ہوں۔ ہاں، reservoirs کی بھی آپ نے بات کی۔ آپ اس بات سے واقف ہیں کہ بہت ساری reservoirs کے کام تو شروع ہو گئے، میں پچھلی بار detailed reply بھی دیا ہوں۔ خاص کوئی reservoir جہاں sanction ہو کر ابھی تک کام شروع نہیں ہوا، آپ مجھے ایک بار بول دیں تو میں ضرور اس کو بھی چالو کروا دوں گا۔

**11.50 ఉ.** గౌరవ సభ్యులు వివేక్ గారు మాట్లాడుతూ కొత్తగా అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మండలాలను కూడా ఇందులోకి తీసుకొచ్చాం, వాటి సంగతేంటని అడిగారు. వాటి విషయంలో ప్రభుత్వం కొత్త సర్కిళ్లను, డివిజన్‌లను ఏర్పాటు చేసింది. HMDA సామర్థ్యాన్ని పెంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా మనం ముందుకు పోతున్నాం. అందులో ముఖ్యంగా మూడు డివిజన్‌లను ఏర్పాటు చేసుకొని సిబ్బందిని కూడా నియమించుకున్నాం. నిజాంపేట, ఇతర గ్రామపంచాయతీల నుంచి రూ. 235 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయి. ఇన్ని బకాయిలున్నప్పటికీ ఎక్కడ కూడా వాటర్ సప్లై విషయంలో ఎక్కడా కనెక్షన్‌లు కట్ చేయకుండా ముందుకు తీసుకపోతున్నాం. నిజాంపేట విషయాన్ని వారు చెప్పారు. తప్పకుండా సంతృప్తికర స్థాయిలో నీళ్లు అందిస్తామని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

పెరిఫెరల్ మునిసిపాలిటీలలో వర్క్ చేయాలంటే 2700 కిలోమీటర్ల మేరకు రోడ్డు ఎస్కవేషన్‌లో పైప్‌లైన్‌లు వేయడానికి మళ్లీ రోడ్లు తవ్వాల్సి ఉన్నది. హైదరాబాదు మహా నగరంలో ఈ రోడ్ల విషయంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉండింది. కానీ ఇప్పుడు కొంతవరకు మెరుగుపడింది. అందువల్ల మళ్లీ రోడ్లు తవ్వాలంటే మళ్లీ ప్రజలు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో చాలా స్పష్టమైన ఆదేశాలు GHMC, HMDAలకు ఇచ్చాం. ఈ మొత్తం 2వేల కిలోమీటర్ల రోడ్డు రెస్టోరేషన్‌ను HMWS చేస్తుంది, 600 కిలోమీటర్లు మాత్రం GHMC చేస్తుంది. అయితే ఇందులో స్పష్టమైన కండీషన్ ఏమిటంటే ఆ రోడ్డు టెండర్ రెస్టోరేషన్ పూర్తయి మన చేతికి వచ్చిన తరువాతనే రోడ్లు తవ్వాలి తప్ప ఆ లోపల తవ్వకూడదనే నిబంధన కూడా పెట్టాం. తప్పనిసరిగా దానికనుగుణంగా సమన్వయంతోనే GHMC, HMWS పనిచేస్తాయని నేను తెలియజేస్తున్నాను. ఇప్పటికే GHMC రోడ్డు రెస్టోరేషన్ గురించి రూ.40 కోట్లు HMWSకి డిపాజిట్ చేసింది.

సభ్యులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ పెరిఫరల్ మునిసిపాలిటీలు, హైదరాబాద్ కోర్ సిటీ గురించి చెప్పారు. అల్టిమేట్‌గా సీవరేజ్, డ్రైనేజ్ లైన్‌లు మిక్సప్ అయిపోయి దానివల్ల భోలక్‌పూర్ వంటి దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయి. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ఆ ఉద్దేశంతోనే భోలక్‌పూర్ గానీ లేదంటే హైదరాబాదులో ఉండే కాలుష్యకారక పరిశ్రమలు గానీ మరియు భోలక్‌పూర్‌లో ఉండే లెదర్ ట్యానరీస్‌ను కూడా తరలించడానికి ఇప్పటికే ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం, వారితో కూడా మాట్లాడుతున్నాం, ఈ పరిశ్రమను చంగిచర్ల ప్రాంతానికి తరలించబోతున్నాం. మిగిలిన కాలుష్యకారక పరిశ్రమలను కూడా జి.ఓ.ఎం.ఎస్.నెం. 20 కింద తరలించడానికి 19 స్థలాలను కూడా గుర్తించామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీటితోబాటు మెయింటెనెన్స్ గురించి అడిగారు. కనెక్షన్‌లు కొత్తగా ఇవ్వాలన్నారు. కనెక్షన్‌లకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు

చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే పూర్తిస్థాయిలో, సంతృప్తికర స్థాయిలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని చెప్పిన విధంగా వేం అవులుపరుస్తావుని తెలియజేస్తున్నాను. STPల విషయాన్ని కూడా లక్ష్మణ్ గారు అడిగారు. ప్రతిరోజు హైదరాబాదు మెట్రో వాటర్ సప్లైలో ఏ నీటినైతే సర్వ్ చేస్తున్నారో డెయిలీ మూడు వేల శ్యాంపుల్స్ from different parts of Hyderabad నుంచి తీసుకొని పరీక్షచేయిస్తున్నాము. భోలక్‌పూర్ వంటి సంఘటనలు మళ్లీ ఎక్కడా జరగకూడదనే ఉద్దేశంతో మూడు ప్రైవేట్ ఏజెన్సీలతో నీటిని ప్రతిరోజు పరీక్షిస్తున్నాము. ఎక్కడెక్కడ ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో అవి కూడా తీసుకుంటున్నాము.

STPలకు సంబంధించి హైదరాబాదు మహా నగరంలో ప్రతిరోజు 1400 MLDల లిక్విడ్ వేస్ట్ జనరేట్ అవుతున్నది. దీంట్లో కేవలం 678 MLD మాత్రమే ట్రీట్ చేస్తున్నాము. మిగతా వాటికి సంబంధించి STPలకు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయి. దానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉదాహరణకు 610 MLDలకే రూ. 1200 కోట్లు అవసరమవుతున్నాయి. కాబట్టి దీనికి సంబంధించి ఏ రకంగా చేయాలని ఆలోచిస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. మొన్న గౌరవనీయులు వెంకయ్యనాయుడు గారు చెప్పిందేమిటంటే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించి, సహకరిస్తుందని చెప్పారు. తప్పకుండా ఆ దిశగా ముందుకు పోతాం.

సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉండే నగర పంచాయతీలు, మున్సిపాలిటీలకు వాటర్ సప్లై పెంచినప్పుడు మిషన్ భగీరథ ద్వారా 100 MLD, 100 LPCD, 135LPCD, 150 LPCD ఇచ్చినప్పుడు నీరు మరియు సీవరేజ్ ఎక్కువ అవుతాయి కాబట్టి STPలు పెట్టాలని చెప్పారు. ఆ విషయం కూడా తప్పనిసరిగా పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

సభ్యులు రాంచంద్రారెడ్డి గారు రెండు, మూడు విషయాలను లేవనెత్తారు. జోన్ 3, 4, 5, 6కి సంబంధించి కోర్ సిటీని ఆరు జోన్‌లుగా విభజించిన మాట వాస్తవం. అందులో 4 జోన్లకు సంబంధించిన డీ.పీ.ఆర్.లు జోన్ 3లో రూ. 281 కోట్లు, జోన్ 4లో రూ. 535 కోట్లు, జోన్ 5లో రూ. 130 కోట్లు, జోన్ 6లో రూ.294 కోట్లతో ప్రపాదనలు సిద్ధం చేశాం. వీటిని జైకాకి మరియు ఇతర సంస్థలకు పంపుతున్నాము. తప్పనిరిగా ఈ డబ్బులన్నీ తీసుకొని కార్యక్రమం పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. దీంతోబాటు వారు మైక్రో టన్నల్ గురించి కూడా అడిగారు. మైక్రో టన్నల్ 2017,మే మాసం వరకు పూర్తిచేస్తాం కానీ దురదృష్టమేమిటంటే వారు ప్రస్తావించిన ప్రశాసన్‌నగర్‌లో హార్డ్ రాక్ ఎక్కువగా వస్తున్నందున మెషినరీ కూడా ఫెయిల్ అవుతున్నాయి.

అంతే కాకుండా టోలిచౌకిలో కూడా పైప్‌లైన్‌లు వేయాలని వారు అడిగారు. తప్పనిసరిగా పైప్‌లైన్‌లు వేసి దానికి తగిన విధంగా ఎస్టిమేట్‌లు కూడా తయారు చేయాలని ఆదేశించాం. ఇక్కడ HMWS మేనేజింగ్ డైరెక్టర్ గారు కూడా ఉన్నారు. వారిని కూడా ఆదేశిస్తాం. ముఖ్యంగా 250 MLD అడీషనల్ రిజర్వాయర్ కెపాసిటీని అదనంగా కోర్ సిటీలో పెంచాల్సిన అవసరమున్నది. దానికి 14 రిజర్వాయర్లను ఇప్పటికే పూర్తి చేశాం. అయినప్పటికీ ఇంకా 250 అడీషనల్ MLD కావాలి కాబట్టి తప్పనిసరిగా దానిని కూడా పరిశీలిస్తాము.

చివరగా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు రెండు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. (1) హైదరాబాదు మహానగరంలో రోజు విడిచి రోజు కాకుండా ప్రతీరోజూ మంచినీటి సరఫరా చేసే విధంగా కార్యక్రమం తీసుకోవాలని చెప్పారు. దానికి అనుగుణంగానే మా కార్యాచరణ రూపొందించుకుంటున్నాము. (2) కృష్ణా నుంచి, గోదావరి నుంచి నీటిని పంప్ చేస్తున్నందున ప్రతినెలా HMWSకి కరెంటు ఛార్జీల రూపంగా నిధులు ఖర్చవుతున్నాయి. కాబట్టి హైదరాబాదుకు అతి సమీపంలో ఒక పెద్ద రిజర్వాయర్ నిర్మాణం చేయండి, తదనుగుణంగా ఎప్పుడైతే నీటిని పంప్ చేయాలో చేసుకుని మొత్తం హైదరాబాదు త్రాగునీటికి సంబంధించి కూడా పెరుగుతున్న ఈ మహానగరానికి 20 TMC రిజర్వాయర్‌ను శామీర్‌పేట, ఇంకొక 20 TMC రిజర్వాయర్‌ను రాచకొండ దగ్గర ఏర్పాటుచేసే ఆలోచన ప్రభుత్వానికున్నది.

**12.00 మ.** శామీర్‌పేట దగ్గర ఉన్న రిజర్వాయర్‌ను మొదటగా తీసుకుంటావుు. దానిని కూడా తప్పకుండా పూర్తిచేస్తాము. ఆ విధంగా హైదరాబాద్ మహానగరానికి వాటర్ సప్లైను, సివరేజీని సంతృప్తికర స్థాయిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మనవి.

MR SPEAKER: The remaining questions are postponed.

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మరియు వారి ఇతర సమస్యల గురించి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. దివ్యాంగులకు మూడు శాతం రిజర్వేషన్ గురించి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3. ఖమ్మం జిల్లాలో కల్తీ వ్యాపారం గురించి శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

MR. SPEAKER: Now, tea break for 15 minutes.

(Then the House adjourned for fifteen minutes)

1.20 మ.

(The House re-assembled at 1.28 p.m. with the Hon'ble Speaker in the Chair)

## లఘుచర్చ

## "రాష్ట్రంలో మత్స్య పరిశ్రమాభివృద్ధి" గురించి

MR.SPEAKER: Now let us take up short discussion on "Development of Fisheries in the State".

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, కుల వృత్తులపై ఆధారపడి జీవించేవారికి ప్రధానంగా మత్స్యకారుల జీవితాల్లోవెలుగులు నింపి, వారిని సామాజికంగా, ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక ఆలోచన మరియు శ్రద్ధతో మత్స్యకార వృత్తిలో జీవిస్తున్న కుటుంబాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రచించి అమలు చేస్తోంది. మత్స్య శాఖ యొక్క ప్రధాన విధులు అన్నీ నీటి వనరుల నుండి అనగా చెరువులు, జలాశయాలు ఉత్పత్తి సామర్థ్యం మేరకు నూతన శాస్త్రీయ పద్ధతులు అవలంభించి చేపల దిగుబడి పెంచడం, మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడం, చేప పిల్లల ఉత్పత్తి చేసి సహకార సంఘాలకు తక్కువ ధరకే అమ్మడం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేయడం, అసలైన మత్స్యకారులకు చెరువులను తక్కువ ధరకు కౌలుకు ఇవ్వడం, మత్స్యకారుల సంక్షేమ పథకాలు అమలు చేయడం మొదలగు కార్యక్రమాలు చేపట్టాము. సమైక్య రాష్ట్రంలో మత్స్య శాఖకు ఒక కోటి రూపాయల బడ్జెట్ ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన ముఖ్యమంత్రి గారు నూట ఒక్క కోట్ల రూపాయలతో బడ్జెట్ కేటాయించి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.

1.30 మ.

కేంద్రప్రభుత్వ సహకారంతో కొన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకొని రావడం జరుగుతుంది. ప్రతిష్ఠాత్మక మిషన్ కాకతీయలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని సింహభాగం జలాశయాలల్లో పూడికతీత కార్యక్రమం వలన మరియు సమృద్ధిగా కురిసిన వర్షాల వలన అన్ని జలాశయాలు, చెరువులు మరియు కుంటలు, జలకళను సంతరించుకొని నీలి విప్లవానికి ఆహ్వానం పలికినటువంటి సందర్భంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో అనేక బృహత్తర కార్యక్రమాలను ప్రారభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 74 జలాశయాలు, 4,324 మత్స్యశాఖ చెరువులు మరియు 19,746 గ్రామ పంచాయితీల ఆధీనంలో చేపలు పెంపకానికి అనుకూలమైనవి. నీటి వనరులు 562814 హెక్టారుల విస్తీర్ణంలో కలవు. ఈ రంగం ద్వారా 3,26,000 మత్స్య కారుల కుటుంబాలకు ప్రత్యక్ష ఉపాధి మరియు ఒక లక్ష కుటుంబాలకు ఇన్‌డైరెక్ట్‌గా ఉపాధి కల్పిస్తున్నాము. 2015-2016 సంవత్సరంలో 11.85కోట్ల విలువ గల రెండు లక్షల ముప్పై ఏడు టన్నుల చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి చేయడం జరిగింది. జి.ఎస్.జి.పి.లో ఇది 0.61 శాతం. రాష్ట్రంలో 3977 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు, మూడు లక్షల ఇరవై ఆరు వేల నూటా యాభై సభ్యులతో రిజిస్టర్ కాబడి ఉన్నాయి. మత్స్యకారుల చేపల ఉత్పత్తి మరియు మార్కెటింగ్ మరియు మహిళా మత్స్యకారుల మార్కెటింగ్ ప్రాసెసింగ్ మరియు విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. ఎక్కువ మంది సభ్యులు సాంప్రదాయ మత్స్యకారుల కులాల నుంచి అనగా ముదిరాజు మరియు గంగపుత్ర కులానికి చెందిన వారు.

ఏజెన్సీ ప్రాంతాలల్లో గిరిజనులు సాంప్రదాయ మత్స్యకారులు లేని గ్రామాలల్లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు, మరియు వెనుకబడిన కులాల వారు ఈ వృత్తి ద్వారా జీవనోపాధిని చేసుకుంటున్నారు. ప్రభుత్వం పెద్దఎత్తున అర్హులైన మత్స్యకారు లందరిని ప్రస్తుతమున్న సహకార సంఘాలల్లో సభ్యులుగా చేర్పించుటకు మరియు నూతన సంఘాలను ఏర్పాటు చేయుటకు ప్రత్యేక సంఘాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఎక్కువ కుటుంబాలకు చేరే విధంగా ఈ ప్రభుత్వం

ఆలోచిస్తున్నది. ఇందులో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాల ఆధునీకరణ, మత్స్య అభివృద్ధి పథకం, ఉచిత చేపపిల్లల పంపిణి, కమ్యూనిటీ హాళ్ల నిర్వహణ, పొదుపు మరియు పరిహారం వంటివి మత్స్యకారుల అభ్యున్నతికి 2016-2017 సంవత్సరానికి అమలు చేపడుతాము. జలాశయాలల్లో చేపలు పట్టే మత్స్యకారులకు పడవలు మరియు వలలు పంపిణి, మార్కెట్ల కొరకు ఆర్థిక సహాయం, మోపెడ్లపై చేపల పంపకం, లగేజ్ ఆటోలపై చేపల అమ్మకం, కేజ్ కల్చర్, చేపల మార్కెట్ నిర్వహణ, రాష్ట్ర ప్రణాళిక నిధులకు అదనంగా కేంద్రప్రభుత్వం నుండి రూ. 14065 లక్షలు రాష్ట్రానికి నీలి విప్లవం క్రింద ప్రధాన జలాశయాలుగా లాండింగ్ కేంద్రాల నిర్మాణం చేయడం జరిగింది. రైతులకు చేపపిల్లల పెంపకానికి, చెరువులు నిర్మించుకొనుటకు రాయితీలు, దానా ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకొనుటకు రాయితీలు ఇవ్వడం జరుగుతుంది. 80 యూనిట్లు కేజ్ కల్చర్ కొరకు కేటాయించడం జరిగింది. చేపపిల్లల పంపిణి కార్యక్రమానికి 2013-2014 ఉమ్మడి రాష్ట్రంలో కోటి రూపాయలు కేటాయిస్తే ఈ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నలభైనిమిది కోట్ల ముప్పై ఐదు లక్షలు కేటాయించడం జరిగింది. సబ్సిడీని 50 శాతం నుంచి వంద శాతం వరకు పెంచడం జరిగింది. 7180 మంది మత్స్యకారులకు రూ. 10,000లతో యూనిట్‌విలువ 50 శాతం సబ్సిడి మీద వలలు మరియు తెప్పలు ఇవ్వడం జరిగింది. మత్స్యకారుల గౌరవాన్ని పెంచేందుకు సుమారు పదిలక్షల యూనిట్ విలువతో 90 శాతం సబ్సిడీతో 409 కమ్యూనిటీ హాళ్లను నిర్మించుటకు నిధులు మంజూరు చేయబడ్డాయి. 4271 మత్స్యకారులకు చేపల వేటకు నిషిద్ధ మాసాలల్లో జులై, ఆగస్టులో ఒక్కొక్కరికి రూ. 1800 చొప్పున పరిహారం క్రింద ఇవ్వడం జరుగుతుంది. 5 జలాశయాలల్లో ప్రయోగాత్మకంగా కేజ్ కల్చర్‌ను చేపట్టడం జరిగింది. 800 మత్స్యకుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కలిగే విధంగా ప్రణాళికసిద్ధం చేయబడింది. ఇప్పటివరకు 33 రీటైల్ చేపల మార్కెట్‌లను రాష్ట్రీయ కృషి వికాస్ యోజన జాతీయ మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థ, వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి, మరియు వ్యవసాయ మార్కెటు కమిటీల నిధుల నుండి నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం వంద చేపల మార్కెట్లకు ఏడున్నర లక్షల వేల యూనిట్లతో డిమాండ్ ఉన్న ప్రదేశాలల్లో నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది.

గౌరవ శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు అనువైన సలహాలు ఇస్తే నిధులు మంజూరు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. జిల్లా కలెక్టర్ల వద్ద అభ్యర్థనను ఉంచుతూ తగిన భూమిని గుర్తించవలసిందిగా జిల్లా మత్స్య పరిశ్రమ అధికారులకు సూచించడమైనది. సంచార చేపల విక్రయాలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం మత్స్యకారులకు రూ.4లక్షల యూనిట్ విలువతో 265 లగేజ్ ఆటోలను మరియు రూ.40వేల తో 518 మోపెడ్లను 75శాతం సబ్సిడీ క్రింద వీరికి ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాలల్లో అతి ముఖ్యమైనది ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం. వీటి ప్రధాన ఉద్దేశాలు నిరుపేదలైనటువంటి మత్స్యకారులపై ఆర్థికభారం తగ్గించుట, చేపల దిగుబడిని పూర్తి స్థాయిలో సాధించుట, మధ్యదళారుల ప్రమేయం లేకుండా మత్స్యకారుల సామర్థ్యాన్ని పెంచి చేపలవిక్రయాలను మత్స్యకారులే చేసుకోవడం. ఈ సంవత్సరం మూడు వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది జలాశయాలల్లో మరియు చెరువులల్లో రూ. 24 కోట్లు వెచ్చించి, 29 కోట్ల చేపపిల్లలను ఉచితంగా పంపిణి చేసి రెండులక్షల నలభై వేల కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కలిగే విధంగా చేయడం జరిగింది. దీని వలన 82వేల టన్నుల ఉత్పత్తి రాగలదని వాటి యొక్క విలువ రూ.410కోట్లుగా అంచనా వేయడం జరిగింది. 2017-2018 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, మత్స్యశాఖ మరియు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నటువంటి అన్ని చెరువులల్లో 40.39కోట్ల చేపపిల్లలు మరియు వాటికి సుమారు రూ.36.35కోట్లు అవసరమని ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల ఫెడరేషన్ ద్వారా జంటనగరాల్లో 11 చేపల విక్రయ కేంద్రాలు నగదు రహిత లావాదేవీలతో నడిపించబడుతున్నాయి. ఈ ఫెడరేషన్ ఆర్థిక పరిపుష్టి కొరకు సంవత్సరానికి రూ.25లక్షలను కేటాయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం మరియు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో బంగారు తెలంగాణ రూపుదిద్దుకోవడానికి వెనకబడి ఉన్న చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నటువంటి కుటుంబాలను సామాజికంగా, ఆర్థికంగా బలపరచడం ఎంతో అవసరమని ఈ దిశగా మా శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: The Short Discussion on the Subject would be continued on the next working day.

The House is now adjourned to meet again at 10.00 AM on Tuesday, the 3rd January, 2017.

The House than adjourned at 01.39 pm to meet again at 10.00 AM on Tuesday, the 3rd January, 2017.

*****

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”